# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

శనివారం 11, జనవరి 2025









# భూలోక.. వైకుంఠం

## ఉత్తర ద్వారం నుంచి భక్తకోటికి దర్శనమిచ్చిన వైకుంఠ రాముడు



**భద్రాచలం, ప్రభాతవార్త :** బంగారు గరుఢ వాహనంపై శ్రీమన్నారాయణుడు, స్వర్ణగజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్వాహనంపై లక్ష్మణస్వామి వార్లు భక్తుల జయ జయ ధ్వానాలతో మంగళవాయిద్యాలతో శ్రీస్వామి వారి అంతరాలయం నుంచి విహరిస్తూ శుక్రవారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు గత నెల డిశంబర్ 31,2024న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన, అతి ప్రధానమైన శ్రీవైకుంఠ ఏకాదశి పరమపవిత్ర దినం సకల జగత్‌కు సృష్టి స్థితి, లయ, కారుకుడైన శ్రీమన్నారాయణుడికి ప్రీతీ ప్రథమైన రోజు, సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన కాలం దేవతులకు బ్రహ్మముహూర్త కాలం అయిన ముక్కోటి దేవతలు తరలివచ్చి తరించే ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.




16 లో..


- ఆధ్యాత్మికతతో పులకరించిన భద్రాద్రి
- తరలివచ్చిన ముక్కోటి దేవతలు
- కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం
- శ్రీరామ జయ రామ జయజయరామ నామజపంతో మారుమోగిన భద్రగిరి
- భక్తుల సేవలో తరించిన అధికార యంత్రాంగం
- వైకుంఠ రాముడిని దర్శించుకున్న మంత్రి తుమ్మల, ప్రజాప్రతినిధులు






2వ పేజీలో...


# ఆ రిజిస్ట్రేషన్లన్నీ.. గ్రామ కంఠాలేనా?

- సెల్ఫ్ డిక్లరేషన్లతో పనికానిచ్చేస్తున్నారు
- ఆబాదీ వర్గీకరణకు ప్రమాణమేమి
- సత్తుపల్లి లావాదేవీలపై ఉన్నతస్థాయి విచారణ జరగాలి

**సత్తుపల్లి-ప్రభాతవార్త**

డోర్‌నెంబర్ల ఆధారంగా సాగిన రిజిస్ట్రేషన్ల పర్వం ఇప్పుడు కొత్తమలుపులు తిరుగుతున్నది. సర్కారీ భూముల్లో నిర్మించిన ఇళ్ళకూ..సత్తుపల్లి రిజిస్ట్రార్ పెద్దఎత్తున రికార్డు హక్కులు కల్పించిన ఉదంతాన్ని ప్రభాతవార్త బహిర్గతం చేసిన క్రమంలో కొత్తకొత్త అంశాలు వెలుగుచూస్తున్నాయి. "గ్రామకంఠ" క్లాసిఫికేషన్ ప్రాపర్టీలను పక్కాగా రిజిస్ట్రేషన్ చేసే వీలుంది. దీన్ని అడ్డుపెట్టుకుని ఈ ఆఫీస్‌లో చేయబడిన దాదాపు అన్ని డాక్యుమెంట్లలోనూ అదే వర్గీకరణ చూపించి దొంగదార్లు వెదుక్కున్నట్లు తెలుస్తున్నది. పైగా ఎవరైతే విక్రయదారులున్నారో.,వారి సెల్ఫ్‌డిక్లరేషన్లనే రికార్డుల్లోకి




# అధికారులకు.. "ప్రసాదం" ముట్టిందా

- ఐకెపి, జిసిసి, పి.ఎ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్లలో అధికారుల కమిషన్ ఎంత...?
- కన్నింగ్ గ్రూపు కుటుంబ సభ్యుల పేరుతో కోట్ల రూపాయల జమ...
- కౌలు దారుల పేరుతో కలెక్టర్‌కే మస్కా కొడుతున్నారా...?
- ధాన్యం కొనుగోలు కేంద్రాల అక్రమాలలో సివిల్ సప్లై అధికారులు కాసులకి కక్కుర్తి పడ్డారా...?
- నల్ల డబ్బుని పెట్టుబడి పెట్టి ఏజెన్సీ ప్రాంతంలో తెల్ల డబ్బుగా మారుస్తున్నారా...?
- ప్రభుత్వ భూమిని కబ్జా చేసే నాటి అధికారులను బెదిరించి సక్రమం చేసుకున్నారా?
- నిఘా వర్గాలు కూపి లాగితే డొంక కదులుద్దా...?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

తెల్ల కాగితాలపై తెల్లారుతున్న బతుకులు అనే కథనం ప్రభాత వార్త దినపత్రికలో గురువారం ప్రచురితమైన సంగతి పాఠకులకు విధితమే... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంచలనం రేకెత్తించిన ఈ కథనానికి గుమ్మడికాయ దొంగ ఎవరంటే... నేనే అన్నట్టు ఉంది కన్నింగ్ గ్రూప్ పరిస్థితి. పెద్దమనిషి ముసుగులో అనేక ఆర్థిక అక్రమాలకు పాల్పడుతూ.. నేను ఒక మంచి దొంగను అంటూ వారికి వారే సర్టిఫికెట్ ఇచ్చుకుంటున్నారు. ఇంతలా ప్రజలకు మంచి చేసే పెద్దమనిషి కౌలు దారుల పేరుతో బహిరంగంగా ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అక్రమంగా




2వ పేజీలో..

# ఆ రిజిస్ట్రేషన్లన్నీ గ్రామకంఠాలేనా ?

**(మొదటి పేజీ తరువాయి..)**

అనుమతించడం ఇక్కడ గమనార్హం. తాము ఏవైతే రిజిస్ట్రేషన్ చేస్తున్నామో అవి గ్రామకంఠ భూములేనని ఈ డిక్లరేషన్లు తెల్లకాగితంమీద రాయించేసుకుని, పనికాని చేస్తున్నారు. ఎందుకంటే గ్రామకంఠ భూముల్ని ప్రభుత్వాలు సెక్షన్:22ఎ(నిషేధిత జాబితా) నుంచి మినహాయించారు. సబ్‌రిజిస్ట్రార్లందరూ దీని విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టరా దని కూడా ఆర్డర్లున్నాయి. ఇందులో ఎలాంటి అస్పష్టత అవసరం లేదు. దీన్ని ఆసరాగా తీసుకుని సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ డోర్‌నెంబర్లమీద రిజిస్ట్రేషన్లు చేసేస్తూ.,ప్రతీ దాంట్లో గ్రామకంఠ మని, సెల్ఫ్ డిక్లరేషన్లు పెట్టుకుని కథ నడుపుతున్నారు. ఐతే సాంకేతికంగా తాము దొరకమని సబ్‌రిజిస్ట్రార్ అనుకుంటూ ఉండవ చ్చు. కానీ ఇక్కడే ఆయన ఇరుక్కున్నారు. అత్యు న్నతస్థాయి విచారణ జరిగితే బండారమంతా బయటపడుతుంది. అదెలానో పరిశీలిద్దాం

### ఉమ్మడి ఎపి హైకోర్టు ఆదేశాలు

గ్రామ కంఠ భూముల్లో ఇల్లుకట్టుకుని దశాబ్దాల తరబడి నివసిస్తున్న తమకు వీటిని అవసరాలకు అమ్ముకునే వీలులేకుండా పోయిందంటూ విజయనగరం జిల్లా సాలూరుకి చెందిన.,సాగడపు విజయ అనే మహిళ ఉమ్మడి ఎపి హైకోర్టుని ఆశ్రయించారు. రిట్‌పిటిషన్ నెంబర్: 9093/2015 పై ఆమె తమ గోడు చెప్పుకున్నారు. గౌరవ జస్టిస్ ఎస్.వి భట్ 02.04.2015 తేదీన తన తీర్పును వెల్లడించారు. మద్రాస్ఎస్టేట్ ల్యాండ్ ఏక్ట్ నుంచి పరిశీలించినా., గ్రామకంఠ భూములనేవి ప్రభుత్వానికి సంబంధంలేనివని అందువల్ల వీటిని నిషేధిత జాబితానుంచి తొలగించి బాజాప్తాగా ఇంటినెంబరుంటే చాలు రిజిస్ట్రేషన్లు చేసి టైటిల్ ఇవ్వమని చెప్పింది. ఆ తదనంతర పర్యవసానాల్లో రెండు తెలుగురాష్ట్రాలూ పై తీర్పుకి అనుకూలంగా జిఓలు జారీ చేశాయి. ఇంతకీ ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే.,సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్‌కి తన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లలో సాంకేతిక వెసులుబాటు చిక్కింది కానీ.,అక్కడే తిరకాసున్నది. "గ్రామకంఠ భూములని" కేవలం సెల్ఫ్ డిక్లరేషన్ సరిపోదు. తదనుగుణ ధృవీకరణ పొందేందుకు ఒక ప్రొసీజర్ ఉన్నది. అదేమంటే.,గ్రామాల్లో ఎవరైతే ఆబాదీ భూముల్లో(గ్రామకంఠ) స్థిరనివాసముంటున్నారో.,వారు తమ ఆస్థుల్ని దర్జాగా రాజమార్గంలో అమ్ముకోవచ్చు. కొన్నవారికి పక్కా టైటిల్ కూడా వస్తుంది. ఐతే ఇందుకు వీళ్ళు కొన్ని పనులు చేయాలి. తమ ఇళ్ళ డోర్‌నెంబర్ల ఆధారంగా చెల్లించిన ఇంటిపన్ను రశీదులను ఆయా తహశీల్దార్లకు సమర్పించి, వారి రికార్డుల్లోని పహణీల్లో లబ్ధిదారుల పేర్లను అధికారికంగా చేర్చుకుని, రెవెన్యూ హక్కులు పొందాల్సి ఉంటుంది. ఈ ప్రొసీజర్ పూర్తయ్యాక తహశీల్దార్లు జారీచేసే రికార్డు ఆధారంగా మాత్రమే గ్రామకంఠ భూములకు రిజిస్ట్రేషన్ అర్హతలు ఆపాదింపబడతాయి. కానీ ప్రతీ వ్యక్తీ ఎవరికివారు తమవి గ్రామకంఠాలేనని ఎలా ధృవీకరిస్తారు. ఈ సెల్ఫ్‌డిక్లరేషన్లను సబ్‌రిజిస్ట్రార్ ఎలా ఆమోదిస్తారు.

### సర్కారీ భూములు లేవని గ్యారంటీ ఏంటి

ఇబ్బడిముబ్బడిగా పదుల సంఖ్యలో డోర్‌నెంబర్ల ప్రాతిపదికన జరిగిన రిజిస్ట్రేషన్లలో జరిగినదంతా "గ్రామకంఠ"మేనా అంటే కాదనే అంటున్నారు. ఇందులో చాలాభాగం సర్కారీ భూముల్లోని వాటికి కూడా ఆబాదీ అంటూ సెల్ఫ్‌డిక్లరేషన్లు అడ్డుపెట్టేసుకున్నారనే ఆరోపణలున్నాయి.

సరే.,వారసత్వాల విషయంలో అంటే.,గిఫ్ట్‌డీడ్‌లకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఇంతపెద్దఎత్తున జరిగిన రిజిస్ట్రేషన్లన్నీ గ్రామకంఠ మంటే నమశక్యంగా లేదనే వాదన ఉన్నది.

అందుకనే ఈ వ్యవహారాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపితే.,ఏది అసలీ ఏది నకిలీ తేలిపోతుంది. ఇందుకు రెవెన్యూవారు నడుంబిగించాలి. జరిగిన ప్రతీ డాక్యుమెంట్‌ని దగ్గరపెట్టుకుని క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరపాలి. ఒకవేళ ప్రభుత్వ భూమి అయితే తక్షణం చర్యలు తీసుకోవాలి. ఆ డాక్యుమెంట్లను కలెక్టర్లకు రిఫర్ చేసి రద్దు చేయించాలి.

# అధికారులకు "ప్రసాదం" ముట్టిందా...

**(మొదటి పేజీ తరువాయి..)**

ధాన్యం వ్యాపారం చేస్తున్నా... ఏ అధికారి కన్నెత్తి చూడడం లేదంటే...ఆ అధికార యంత్రాంగానికి "ప్రసాదం"గట్టిగానే ముట్టిందా అనే ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్ము అధికారులకు ఉందా...? అనే విస్తృతమైన చర్చ ప్రజల్లో జరుగుతుంది. రైతులకు సహకరించాల్సిన దాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు, సంబంధిత శాఖ అధికారులు కన్నింగ్ గ్రూప్ ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి సాధారణ రైతును పక్కనపెట్టి బ్రోకర్ వ్యవస్థకు పట్టం కట్టారన్న వాదన ప్రతి గ్రామంలో ఉంది. జానంపేట,టీ కొత్తగూడెం,అక్కినేపల్లి మల్లారం, కత్తి గూడెం ధాన్యం కొనుగోలు సెంటర్లలో పెద్ద ఎత్తున ధాన్యం విక్రయాలు జరిపి కోట్ల రూపాయల డబ్బులు వారి కుటుంబ సభ్యుల ఖాతాల్లో జమ అయినది అన్నది నగ్న సత్యం.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జానంపేట, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు,యూనియన్ బ్యాంక్ మణుగూరు బ్రాంచీలలో ఖాతాలు తెరిచి రైతుల దగ్గర పెట్టుబడి, వడ్డీ వ్యాపారం పేరుతో దోచుకున్న సొమ్మును వైట్ మనీగా మార్చుడానికి పై బ్యాంకులను ఉపయోగించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇంత దందా జరుగుతు న్ననిఘా వ్యవస్థ నిద్రావస్థలో జోగుతోందా... లేక కన్నింగ్ గ్రూప్ విసిరిన కరెన్సీ నోట్లను లెక్కపెట్టు కుంటుందా...

అని ప్రజలు చర్చించు కుంటున్నారు.గడచిన కొన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని శాఖల అధికారులను తన అక్రమాలకు అడ్డుపడకుండా నోట్ల కట్టలతో నోరు మూయించాడని పెద్ద ఎత్తున ప్రచారంలో ఉంది.

ఓ పార్టీ నాయకుడికి అత్యంత సన్నితంగా ఉంటూ ఈ ప్రాంతంలో రైతులను ఆర్థికంగా దోచుకున్నాడని వాడవాడల ప్రచారం నా నుడి లో ఉంది.ఇదే ధన మదంతో ప్రభుత్వ భూమిని చెరపట్టి నాటి అధికార యంత్రాంగానికి సవాల్ విసిరినాడని స్థానికులు అంటున్నారు. గ్రామపంచాయతీ పరిధి ఒక సామాన్యుడి ఇల్లు కట్టుకుంటే సవా లక్ష సందేహాలతో ప్రశ్నించే పలు శాఖలు ఏ కారణం చేత నోరు ఎత్తలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఒక నెల కరెంటు బిల్లు కట్టకపోతే కస్సు బుస్సు న లేచే విద్యుత్ శాఖ వారు ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ భూమిని బహిరంగంగా కబ్జా చేసి కట్టిన వ్యాపార సముదాయానికి అడ్డగోలుగా కరెంట్ కనెక్షన్ ఇచ్చిన వైనం నేటికీ ప్రజల్లో ప్రశ్న గానే మిగిలి ఉంది.

అడిషనల్ కలెక్టర్ ఆదేశాలను సైతం గడ్డి పోచలా పక్కకు పెట్టి ప్రభుత్వ భూమిలో అక్రమంగా వ్యాపారం చేస్తున్న విషయంపై ప్రస్తుత కలెక్టర్, ఐటీడీఏ పిఓ ఆరా తీస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

## ఉత్తర ద్వారం నుంచి భక్తకోటికి దర్శనమిచ్చిన వైకుంఠ రాముడు













## ప్రధాని మోడి దిష్టిబొమ్మ దగ్ధం



*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*

రైతుల పోరాటానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత 46 రోజుల నుండి ఢిల్లీ సరిహద్దుల్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగ్జిత్సింగ్ దలైవాలు ప్రాణాలను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ కోరారు. శుక్రవారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఆ సంఘం తల్లాడ మండల కమిటీ సమావేశంలో మాదినేని రమేష్ మాట్లాడుతూ 62 సంవత్స రాల వయసున్న దలైవాల్ 46 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆయనకు ఏమైనా జరిగితే కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, రైతులందరిని సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడి దిష్టిబొమ్మను రింగ్ రోడ్ సెంటర్లో దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, షేక్ నన్నే సాహెబ్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, మన్నేపల్లి రామారావు, సైదులు, ముచ్చింతల చెన్నయ్య, పేరసాని వెంకటయ్య, పాకలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌సరఫరాకు అంతరాయం

*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం ఫీడర్లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తల్లాడ విద్యుత్ శాఖ ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు. అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట, లక్ష్మీనగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కేంద్రం అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలి



*కూసుమంచి, జనవరి 10 (ప్రభాతవార్త) :*

కేంద్రప్రభుత్వం రైతులపట్ల తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లానాయకుడు మల్లెల సన్మాతరావు అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలకేంద్రంలో రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ దీక్షకు మద్దతుగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో రైతులు సంక్షభంలోకి నెట్టబడుతున్నారని విమర్శించారు. దేశంలో రోజురోజుకు రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రం తక్షణమే స్పందించి రైతుచేస్తున్న దీక్షను విరమింపచేసి, రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటుధర కల్పించాలని పంజాబ్ హర్యానా సరిహద్దులలో ఖనేరీలో 46రోజులుగా దీక్ష చేస్తున్న రైతు ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్రం మరిచిందని దుయ్యబట్టారు. తెలంగాణ రైతుసంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి, రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, గన్యానాయక్, పాపయ్య, బడేటి శ్రీను, ఉపేందర్, మాధవరావు, రవి, వెంకన్న, కట్టా రంగయ్య, రాధాకృష్ణ, వెంకటయ్య, రూప్లానాయక్, నవీన్, సంఘీభావంగా రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## మనిషికి చదువుతో పాటు మానవ వికాసం అవసరం

### - జిల్లా ఆర్‌సిఎం బిషప్ సగిలి ప్రకాష్




*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*

ర్యాంకుల మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఆత్మహత్యల వైపు ప్రేరేపింపజేస్తున్నారని జిల్లా ఆర్‌సిఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రెడ్డిగూడెంలోని క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్స్ కొరి థోమస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మర్రకట్ల శ్రీకాంత్ అధ్యక్షతన జరగగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు వేలకే తమ కళాశాలలో విద్యాబోధన చెబుతామంటే ఆర్థికంగా ఉన్న వారు ఎల్‌కేజీలకు మూడు లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తూ ఫ్యాషన్‌గా తమ పిల్లలకు మూడు లక్షల ఫీజులు చెల్లించామని గొప్పగా చెప్పుకుంటుండగా విద్యార్థినీ




విద్యార్థులు కార్పోరేట్ కళాశాలల్లో వేధింపులు తాళలేక రైలు పట్టాలపై, భవనాలపై నుండి దూకి ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్య స్థితికి నేటి తల్లిదండ్రులు తయారుచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువులో ర్యాంక్‌లు అవసరమే గాని, మనిషిని మనిషిగా గుర్తించే వ్యక్తిత్వం, వికాసం మనిషికి ఉన్నప్పుడే విద్యార్థులు కాని, ఆ కుటుంబాలు కాని వసుధైక కుటుంబంలో గుర్తింపు లభిస్తుందని, కులాలకు, మతాలకు, వర్గాలకతీతంగా విద్యలో రాణించాలని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో మనిషికి కేవలం చదువుతో పాటు సమగ్ర అభివృద్ధి, మానవ వికాసం అవసరం ఉంటుందని అవి లేనప్పుడు ఎంత చదివినా ప్రయోజనం వ్యర్థం అని వాపోయారు. తమ క్రీస్తు జ్యోతి కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన బ్రదర్ జేవీయర్ అమల్, గోవా శౌరయ్య, ఎం. సంపత్‌లను ఘనంగా బిషప్ సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పిల్లలు ఆనందోత్సాహాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గత రెండు సంవత్సరాల నుండి అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్‌తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ ప్రిన్సి, లెక్చరర్లు అప్పారావు, అబ్రహం, లూర్దు, దాసరి దానియేలులను కూడా ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

## శ్రీరామనామ స్మరణతో కిటకిటలాడిన ఆలయాలు

*కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త*



ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని ఆలయాలన్నీ శ్రీరామ స్మరణతో భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ప్రవేశం, తెల్లవారుజామున మూడు గంటల నుండి ప్రత్యేక పూజలు, పూర్వ వీధుల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి రామాలయంలో శ్రీరామనామ జపంతో ఆలయాలన్నీ మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఈఓ ఎస్‌విడి ప్రసాద్, ఆలయ అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు, విశాలాంధ్ర రిపోర్టర్ రాథోడ్ శ్రీనివాస్, వార్త రిపోర్టర్ కాకిత రామారావు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## 7 ఏళ్ల చిన్నారిపై అఘాయిత్యం....

### - పోలీస్‌ల అదుపులో నిందితుడు.....

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:*

చాక్లెట్ ఇస్తానని నమ్మబలికి అభం శుభం తెలియని ఓ చిన్నారిపై ఓ దుర్మార్గుడు అఘాయిత్యం కి పాల్పడిన సంఘటన మండలంలోని ప్రశాంతి నగర్ విశ్వరూప థియేటర్ వెనక ఓ ప్రైవేట్ కాలేజీ కి సంబంధించిన శ్రీకాంత్‌కి చెందిన మెస్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్నాళ్లుగా మెస్సులో కుకింగ్ సెక్షన్లో పనిచేస్తున్న ఓ కుటుంబం అక్కడే నివాసం ఉంటున్నారు. అదే మెస్ కుకింగ్ సెక్షన్లో ఆ వ్యక్తి పని చేస్తున్నాడు. అదే సమయంలో అందరూ వేరువేరు గదుల్లో పనులు చేసుకుంటున్నారు. అక్కడే ఉంటున్న చిన్నారి పై కన్నేసిన కీచకుడు చాక్లెట్ ఇస్తానని నమ్మ బలికి వేరే రూమ్ లోకి తీసుకెళ్లాడు. నోరు మూసి అదును చూసి చిన్నారిపై అఘత్యం పాల్పడ్డాడు.. ఎం జరుగుతుందో తెలుసుకోలేని స్థితిలో చిన్నారి అరుపులు వేయడంతో నిందితుడు అక్కడే దొరికాడు. నిందితుడిని దేహశుద్ధి చేశారు. చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రమణ రెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకొని.. నిందితున్ని అదుపులో తీసుకున్నారు.. పూర్తి వివరాలతో విచారణ చేశారు. నిందితుడుపై ఫోక్సు చట్టం కింద కేసు నమోదు చేశారు. చిన్నారి నీ వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు

## నేడు మండలంలో విద్యుత్‌సరఫరాకు అంతరాయం

*కూసుమంచి, జనవరి 10 (ప్రభాతవార్త) :*

నేడు మండలంలో విద్యుత్ సరఫరా ప్రకటించిన ఏరియాలలో నిలిపివేయబడుతుందని పాలేరు, కూసుమంచి ఏఈలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పెరికసింగారం సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ లైన్ మెయింటనెన్స్ లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తావుర్యా తెలిపారు. దీని ఫలితంగా జక్కేపల్లి, పెరికసింగారం, గట్టుసింగారం, మల్లేపల్లి, గన్యాతండ, గోరీలపాడు, రాజుతండా, భగవాన్‌తండా, తుమ్మలతండాలలో సరఫరాకు అంతరాయం ఉదయం 8గంటలనుంచి, మధ్యాహ్నం 12గంటలవరకు ఉంటుందని తెలిపారు. జీళ్లచెరువు సబ్‌స్టేషన్ పరిధిలో కూడా జీళ్లచెరువు, గోపాలరావుపేట, నేలపట్ల, మునిగేపల్లి, అగ్రహారం గ్రామాలలో సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ డి అశోక్ తెలిపారు. ఈ ఏరియాలలో ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈలు కోరారు.

## రైతులకు రుణమాఫీ అమలుచేయాలి

*కూసుమంచి, జనవరి 10 (ప్రభాతవార్త) :*



రైతులందరికీ భేషరతుగా రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లానాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపుమేరకు. మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరెడ్డి, గుండా ఉపేందర్‌రెడ్డి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా 50శాతం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నాయకులు చెప్పింది ఒకటి ఇప్పుడు చేసేది మరొకటి అని దుయ్యబట్టారు. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతుభరోసా పదిహేనువేల రూపాయలు అందజేయాలని కోరారు. అదేవిధంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కౌలురైతులకు 12వేలు అందించాలని, అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో వెంటనే అమలుచేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పి మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం మహేందర్‌నాయక్, మండ చంద్రశేఖర్‌గౌడ్, బద్దం వెంకటరెడ్డి, దాసరి దుర్గయ్యయాదవ్, పిట్టల వేణుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## సారపాక ఐటీసీలో ఐఎన్టీయూసీ జెండా ఎగురవేయాలి

**ఎంపీ బలరాం నాయక్**

*బూర్గంపహాడ్ ,జనవరి 10 , ప్రభాత వార్త:*



ఈనెల 31న ఐటిసి సారపాకలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు గెలుపు సాధించి ఐ టి సి లో ఐఎన్టీయూసీ ఎగురవేయాలని మాజీ కేంద్ర మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. సారపాక లోని ఐ టి సి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ,పార్టీ తో పాటు తాను ఐఎన్టీయూసీ కార్మిక సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల గెలుపుకై నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మన ప్రభుత్వమే ప్రభుత్వం ఉంది కాబట్టి ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలను గెలిపించుకుంటే. ప్రభుత్వం చే యాజమాన్యం మీద ఒత్తిడి తెచ్చైనా సరే కార్మికులకు ఆమోద్యయోగ్యమైన వేతనం ఒప్పందం చేసుకోవచ్చన్నారు .ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్షులు గోనె రామారావు,ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, యూనియన్ నాయకులతో పరిశ్రమలో జరగనున్న ఎన్నికల నిర్వహణ గురించి పరిశ్రమలలో ఉన్న పరిస్థితులు గురించి వివరించారు. తదనంతరం మోతిలాల్ అనే కార్మికుడు ఐఎన్టీయూసీలో చేరారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతు సమస్యలపై తహసీల్దార్ మెమోరాండం

*బూర్గంపహాడ్, జనవరి 10, ప్రభాత వార్త:*



భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి, గత 13 నెలలుగా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా 2లక్షల రుపాయల వ్యవసాయ రుణమాఫీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి సంవత్సర పాలన పూర్తయిన నేటికి 50శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్ రబీ కలుపుకొని ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి, నేటి వరకు ఖరీఫ్ సీజన్ కు విడుదల చేయాల్సిన పెట్టుబడి సాయాన్ని విడుదల చేయలేదని, రైతు భరోసా విషయంలో కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను వంచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చుక్కపల్లి బాలాజీ, జిల్లా నాయకులు కేసాగాని శ్రీనివాస గౌడ్, యువ మోర్చా నాయకులు దుప్పటి సురేష్, వెలిశెట్టి రామారావు, కోడెబోయిన రవి, అంగోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న ఆచారాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు కృషి

**-రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



అంతరించిపోతున్న గిరిజన ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు పాతకాలపు ఆదివాసి కట్టడాలు ప్రాముఖ్యంలోకి తేవడానికి గిరిజన గ్రామాలలో సందర్శించి గిరిజనులకు అవగాహన కల్పించడానికి రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం మరియు స్టూడియో పంచతంత్ర బృందాలు పర్యటిస్తున్నామని రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సందర్శించి మ్యూజియంలోని కోయ కళాఖండాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు పాతకాలపు కల్చర్ కు సంబంధించిన కళాఖండాలను ఎగ్జిబిషన్ రూపంలో పర్యాటకులకు చూపడమే కాకుండా వాటిని అమ్మకాలు జరిపి వాటి ద్వారా ఉపాధి పొందాలని అన్నారు. ఈ బృందం యొక్క సభ్యుల పర్యటన ముఖ్య ఉద్దేశం గ్రామాలలో పాతకాలపు రాజుల కాలం నాటి కట్టడాలు మరియు దిగుడు బావులు మెట్ల బావులలోని నీరు వాడకం లేకపోవడం వలన అవి పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి పాడు బడ్డ బావులుగా వదిలేస్తున్నారని, వాటిలోని చెత్తను తీసి ఆ నీరుని ఏ విధంగా ఉపయోగించుకోవాలో గ్రామస్తులకు పూర్తిస్థాయిలో తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 600 బావులు వరకు మంచినీటి బావులుగా మార్చి ప్రజలకు వాడుకములోకి తేవడం జరిగిందని అన్నారు. పర్యాటకానికి అనువుగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సూచనలు మేరకు ఇక్కడ ఉన్న పర్యాటక స్థలాలను గుర్తించడం జరిగిందని, అందులో ముఖ్యంగా ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న గిరిజన మ్యూజియంలో పాతకాలం నాటి కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఖండాంతరాలకు వ్యాపింప చేయడానికి ప్రత్యేకంగా డిజైన్ చేసి పంచతంత్ర బృందాలతో చిత్రీకరించడం జరుగుతుందని అన్నారు. పల్లె ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎక్కువ శాతం పట్టణాల వైపు వెళ్లడానికి మొగ్గు చూపుతున్న, పండుగలకు ఇతర వేడుకలకు తప్పనిసరిగా వారి స్వగ్రామాలకు వస్తూ ఉంటారని, ఎందుకంటే తప్పనిసరిగా పట్టణాల కంటే పల్లెలే చాలా కట్టుబాట్లతో ప్రజలు జీవిస్తూ ఉన్నందున పట్టణాలలో ఉద్యోగాలు చేసిన తప్పనిసరిగా వారి స్వగ్రామాలకే వచ్చి పండగలు జరుపుకొని సంతోషంగా కుటుంబంతో గడుపుతారని అన్నారు. గోదావరి చెంతనే ఉన్న గ్రామాలు ప్రకృతి అందాలకు పెట్టిన పేరని, అటువంటి ప్రకృతి పరంగా దొరికే పండ్లు ఫలాలు మరియు ఔషధ గుణాలకు సంబంధించిన ఇప్పపువ్వు, పుట్ట తేనె, నెయ్యి కాకరకాయ పచ్చళ్ళు వంటి శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని, వాటిని క్రమ పద్ధతిలో డిజైనింగ్ చేసి మార్కెటింగ్ చేసుకుంటే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. గిరిజనులకు సరైన అవగాహన లేక వాటిని వృధా చేసుకుంటున్నారని అందుకు వారికి అవగాహన కల్పించి వాటి యొక్క గుణ గణాలను 10 మందికి తెలిసే విధంగా చేసి వారు జీవనోపాధి కల్పించుకోవడానికి కృషి చేయడానికి ఈ గ్రామాలు పర్యటిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నిహారిక, శ్రావణి, ఆదిత్య, ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ మరియు పంచతంత్ర బృందం సభ్యులు మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఉత్తరద్వార దర్శనం

**-పర్ణశాలలో ఉత్తరద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారం ద్వారా శుక్రవారం ఉదయం భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటలకు స్వామి వారికి అభిషేకములు నిర్వహించి, తదుపరి రాముల వారిని గరుడ వాహనం మీద, అమ్మవారిని గజవాహనంపై, లక్ష్మణస్వామిని హనుమద్ వాహనంపై, గోదా అమ్మవారిని పల్లకీపై వేంచేపు చేసి ఉత్తరద్వారం నందు కూర్చోబెట్టి ఉదయం 5 గంటలకు ఉత్తరద్వారంను తెరిచి భక్తులకు స్వామి వారి దర్శనాన్ని అందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధూపం భక్తులకు అలరించి అట్టి దూపం ద్వారా సాక్షాత్తు వైకుంఠ నుంచి స్వామి వారే కనిపించే విధంగా భక్తులకు స్వామి వారి దర్శనాన్ని కల్పించారు. ఉత్తరద్వారం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద విన్నపాలు గావించి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు స్వామి వారి ఉత్తరద్వార దర్శనం కలగడంతో జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదాలతో ఆ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమ్రోగింది. భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేలా అన్ని ఏర్పాట్లను దేవస్థానం అధికారులు నిర్వహించారు. ఉత్తరద్వారాన్ని ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తరద్వార దర్శనం అనంతరం స్వామి వారు గరుఢ, గజ,హనుమద్ వాహనాల ద్వారా పురవీధుల్లో తిరువీధి సేవను నిర్వహించారు. భక్తులకు స్వామి వారి దర్శనభాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీ.ఐ అశోక్‌బాబు, దేవాలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఎంపీవో రామకృష్ణ, పలువురు రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్‌శాఖ, ఇరిగేషన్ శాఖ, అధికారులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో రాణించిన అంగన్వాడి టీచర్‌కు ఘన సన్మానం

*సారపాక, జనవరి 10, ప్రభాతవార్త:*



అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తూనే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లొ ప్రతిభ కనబరచిన అంగన్వాడీ టీచర్ కనితి కృష్ణవేణి కి గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టుదల,కృషి ఉంటే వయసు అడ్డురాదని నిరూపించిన అథ్లెట్ కణితి కృష్ణవేణి ప్రతిభ అభినందనీయమని అన్నారు. జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లొ జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ కంపిటేషన్లొ 100 మీటర్స్ లొ మూడవస్థానము, 200 మీటర్స్ లొ రెండవ స్థానం లాంగ్ జంప్ లొ రెండవ స్థానం 4 100 రిలే లొ మూడవ బహుమతి లను సాధించిన బూర్గంపహాడ్ మండలం తాళ్లగొమ్మూరు గ్రామ అంగన్వాడీ టీచర్ కణితి కృష్ణవేణి మండలానికే గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా తాళ్ళగొమ్మూరు గ్రామ పెద్దలు, మండల అంగన్వాడీ టీచర్స్, స్థానిక నాయకులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తాళ్ళగొమ్మూరు అంగన్వాడీ కేంద్రంలో కణితి కృష్ణవేణికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దలు మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని కృషి పట్టుదల ముందు వయసు అడ్డుకాదని ఈ విజయాన్ని అందుకోవటానికి ప్రోత్సహించి సహకరించిన ఆమె భర్త రాజు తమ ఇద్దరు పిల్లల సహకారం కూడా గర్వించదగినదని తెలిపారు. కణితి కృష్ణవేణి మాట్లాడుతూ ఆమెకు సహకరించిన కుటుంబ సభ్యులకు ఆమెకు సాధన ఇచ్చి ప్రోత్సహించిన కోచ్ కు ఇంతటి అభిమానంతో తనను సన్మానించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఫిబ్రవరి నెలలో కేరళ రాష్ట్రంలో జరగబోయే నేషనల్ అథ్లెటిక్స్ లో అవకాశం సంతోషంగా ఉందని,సాధన చేసి తప్పకుండా విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తంచేశారు. బెల్లంకొండ రామరావు, బెల్లంకొండ వాసుదేవరావు, తాళ్లగొమ్మూరు మాజీ సర్పంచ్ కోయల పుల్లారావు, తాతా మదవి లత, బేబీ,తేజవత్ మంగీలాల్,హెడ్ మాస్టర్ కోటేశ్వరరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి

కొత్తగూడెం టౌన్, జనవరి 10 - ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బీ శౌరి అన్నారు. శుక్రవారం రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో ప్రారంభమైన గేట్ టూ గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా జే.బీ శౌరి హాజరై పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,



ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. లెజెండ్స్ క్రికెట్ పోటీలు మొదటి సంవత్సరం విజయవంతం అయినా మాదిరిగానే ఈ రెండవ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముందుగా టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించారు. మొదటి మ్యాచ్ కేజీఎఫ్ లెవెన్ జట్టుకి,లెవన్ బుల్లెట్స్ జట్ల మధ్య జరగగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లెవెన్ బుల్లెట్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 89 రన్స్ చేయగా కేజీఎఫ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 90 రన్స్ చేసి గెలుపొందారు.ఈకార్యక్రమంలో రాజేందర్ సేవా సంస్థ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్,దంత వైద్యులు కవిత, న్యూరో వైద్యులు మురళి, దేవర్ల లింగమూర్తి, జీవి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ నిర్వాహకులు ఘణవారి. సూర్యతేజ,ఘనపురం తివిక్రమ్,కనుకుంట్ల శ్రీను,దేవర్ల రాజు తదితరులు పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రాజేశ్వరరావుకు సన్మానం

రుద్రంపూర్, జనవరి 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జెవిఆర్‌ఓసి పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో జెవిఆర్‌ఓసి మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్న రాజేశ్వరరావు ను సత్కరించడం జరిగింది. జెవిఆర్‌ఓసి సేఫ్టీ, ప్రొడక్షన్ మీ ఆధ్వర్యంలో ఇంకా పెరగాలని కార్మికుల సంక్షేమం చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు, బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర బట్టి విక్రమార్క సీనియర్ నాయకులు చెన్నకేశవరావు బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసార్ల సమ్మయ్య,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి,కిషన్ రావు,మురళి కృష్ణ,రఫి దావుద్, కొమరయ్య,రాజేందర్, శ్రీకాంత్,మోహన్, కల్వల శ్రీను,సత్యనారాయణ, వెంకటస్వామి,కట్ల కృష్ణ, షరీఫ్, రమేష్, పోశం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి



కొత్తగూడెం లీగల్, జనవరి 10 - ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి జి.భానుమతి, శుక్రవారం పాల్వంచలోని మూడు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం, షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం, పాల్వంచ లో ఆహారపు మెనూను సరిగా పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు.న్యాయమూర్తి తో పాటు సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

## సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

రుద్రంపూర్, జనవరి 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియాలోని ఎన్టీఆర్ నగర్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ మోడ్రన్ ధోబి ఘాట్ ప్రక్కన సింగరేణి వ్యవసాయ గోదాం శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్, చేనేత జౌళి శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మట్టా రాగమయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... దాదాపు 34 లక్షల వ్యయంతో సింగరేణి సంస్థ వ్యవసాయదారులకు వారి పంటను దాచుకొనే సౌకర్యార్థం ఈ వ్యవసాయ గోదాం ను నిర్మిస్తున్నారని, దీనిని వ్యవసాయదారులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి ప్రతినిధిగా సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, జె.వి.ఆర్.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, జే.వి.ఆర్. ఓసి సీనియర్ పిఓ కే దేవదాస్ ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు

## ఆర్బిఎస్ కే లో ఖాళీగా పోస్టులకు నియామకాలు పూర్తి

కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:



జిల్లా వైద్యారోగ్య శాఖ నందు శుక్రవారం ఆర్బిఎస్ కే లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు మెరిట్ లిస్ట్ ఆధారంగా నిర్వహించిన నియామక ఇంటర్వ్యూ కు ఇద్దరే హాజరయ్యారు . ఇందులో ఇద్దరు ఫార్మాసిస్టులకు ఎంపికయ్యారు. అదేవిధంగా మూడు ఏఎన్ఎం పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూ లో ముగ్గురు హాజరవడం జరిగిండి. వీరికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ చేతుల మీదగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి బాలాజీ నాయక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే.సుదర్శన్, సూపరెంట్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్, రతన్ రాజ్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన కొత్వాల

పాల్వంచ టౌన్, జనవరి 10 - ప్రభాతవార్త: పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో శుక్రవారం కారు, ఆటో ఢీకొనగా ఐదుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజుదొర తో మాట్లాడారు. క్షతగాత్రుల బంధువులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, గంధం నరసింహారావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, కొండం పుల్లయ్య, కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 10 - ప్రభాతవార్త: స్థానిక భజనమందిర్ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు హరిదాసు, పల్లెపడుచు వేషధారణలో అలరించారు. విద్యార్థులు పతంగులు



ఎగురవేసి ఆనందపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వి. ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ... సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష, వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలమని తెలిపారు. పాఠశాల ఏజీఎం జయప్రకాష్ పిల్లలు ఎంతో ఆహ్లాదకరంగా ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య పిల్లలకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీలు రేణుక, స్రవంతి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలోని హామీలు నెరవేర్చాలి



జూలూరుపాడు, జనవరి 10 - ప్రభాతవార్త: బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీని 50 రైతులు మాత్రమే అయినది, రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి రావడం బాధాకరం, "రైతు భరోసా పేరుతో ఎకరాకు ఏడాదికి 15000 రూపాయలు ఖరీఫ్, రబీ కలుపుకొని మేనిఫెస్టోలో పెట్టాని నేటి వరకు ఖరీఫ్ పంటకు డబ్బులు ఇవ్వలేదు, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి, సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి రైతులని కాంగ్రెస్ పార్టీ మోసం చేసినది, రైతులకు ఇచ్చిన హామీలు అన్నిటినీ అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, తెల్లం నరసింహారావు, నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్, సిరిపురపు పుల్లారావు, నాగ శ్రీను, వెంకట్రావు గోపాలరావు వెంకటేశ్వర్లు, చిలుకూరి కిరణ్, పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**జూలూరుపాడు, జనవరి 10 - (ప్రభాతవార్త):**
ఈనెల 11వ తేదీ నుండి పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలను వివిధ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు నూతన వస్త్రాలను ధరించి సంబరాల్లో పాల్గొన్నారు దీంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో సైతం పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కొత్తగూడెం క్రైం, జనవరి 10 - (ప్రభాతవార్త):**
ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్న వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రామవరం వన్నందాస్ గడ్డలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం... రామవరం వన్నందాస్ గడ్డ బస్తీలో ఇర్రి అవినాష్ (29) అనే యువకుడు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి గత కొంత కాలంగా కొత్తగూడెంలోని ఒక వివాహితతో సంబంధం పెట్టుకున్నాడు. సదరు మహిళతో వివాదం పెట్టుకొని ఆ మనస్పర్ధతో జీవితంపై విరక్తి చెంది మద్యం సేవించి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సి ఈ ఆర్ క్లబ్ ను సందర్శించిన ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి

**రుద్రంపూర్, జనవరి 10 - (ప్రభాతవార్త):**



రుద్రంపూర్ లోని సిఈఆర్ క్లబ్ ను శుక్రవారం డిజిఎం (పర్సనల్), కొత్తగూడెం ఏరియా గారితో కలిసి ఎస్వోటు జీఎం కోటిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు రుద్రంపూర్, గౌతంపూర్ మరియు పరిసర ప్రాంతాల నివాసం ఉంటున్న ఉద్యోగులకు వారి కుటుంబ ఫంక్షన్స్ చేసుకొనుటకు వీలుగా ఉన్నటువంటి గౌతంపూర్ కమిటీ హాల్ మరియు రామవరం కమ్యూనిటీ హాల్ తోపాటు సిఈఆర్ క్లబ్ ను కూడా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డితో పాటు డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకే ఓసి సంక్షేమాధికారి ఖలీల్, సివిల్ సూపర్వైజర్, సిఈఆర్ క్లబ్ కేర్ టేకర్ పాల్గొన్నారు.

## గౌతంపూర్‌లో ట్రాఫిక్ నిబంధనలపై రంగవల్లులు



**కొత్తగూడెం టౌన్, జనవరి 10 - (ప్రభాతవార్త):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జెడ్పీహెచ్ఎస్ గౌతంపూర్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలను స్ఫురించే రంగవల్లుల సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇటీవల పాఠశాల విద్యాశాఖ విద్యార్థులతో ట్రాఫిక్ నిబందనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పేరిట పాఠశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతిని పురస్కరించుకొని రంగవల్లుల ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, భిక్కులాల్, గజం శ్రీనివాస్, సరస్వతి, శాంతిశ్రీ, రాములు, కరీముల్లా, విజయామృత రాణి, శశికళ, ఉదయ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**చండ్రుగొండ (ప్రభాతవార్త)**
చండ్రుగొండ మండలంలో : అప్పుడే సంక్రాంతి హడావుడి మొదలైనది, గ్రామల్లో సంక్రాంతి పండుగ సందడి సంతరించుకున్నది, చండ్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో



టీచర్లు, విద్యార్థులు కలిసి సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు, విద్యార్థులు కొత్త కొత్త వస్త్రధారణతో ఇక కాలానికి అనుగుణంగా పాఠశాల ఆవరణలో రంగు రంగుల ముగ్గులు దిద్ది కొత్త పుంతలు తొక్కిన్నారు, భోగి మంటలు వేసి పిల్లలు టీచర్లు సందడి చేసిన్నారు. పాఠశాల విద్యార్థి హరిదాసు వేషధారణ ధరించి పిల్లలకు తెలుగు సంప్రదాయన్ని టీచర్లు వివరించారు అనంతరం విద్యార్థులు రంగు రంగుల గాలిపటలు వేగరవేసి కేరింతలు కొట్టి సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు...ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ప్రవీణ, టీచర్ కృష్ణకుమారి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## సెల్ ఫోన్లకే పరిమితమైన పంతులు పట్టించుకోని అధికారులు



**చండ్రుగొండ (ప్రభాతవార్త)**
ప్రభుత్వము ఉపాధ్యాయులు మెరుగైన విద్య విద్యార్థులకు అందించాలని మొత్తుకుంటున్న ఇక్కడ ఉపాధ్యాయుడు ఒకరు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు వివరాల్లోనికి వెళ్తే చండ్రుగొండ మండలం బెండలపాడు లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు శుక్రవారం విద్యార్థులకు విద్య బోధన చేయవలసి ఉండగా వారిని చెట్ల కింద కూర్చోబెట్టి తాను మాత్రం సెల్ఫోన్లో రీల్స్ చూస్తూ దానిలోనే



నిమగ్నమైనాడు సంబంధిత అధికారులు ఉపాధ్యాయులు సెల్ ఫోన్లను ఆఫీస్ రూమ్ లోనే ఉంచి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని అధికారులు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్న ఇక్కడ ఉపాధ్యాయుడు మాత్రం తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు పాఠశాలలో 155 మంది విద్యార్థులు గాను 8 మంది ఉపాధ్యాయులు పనిచేయవలసి ఉండగా శుక్రవారం కేవలం ముగ్గురే ఉపాధ్యాయులు ఉన్నారు మిగిలిన ఉపాధ్యాయులు ఎక్కడ అని విలేకరులు అడిగిన ప్రశ్నకు హెచ్ఎం రమేష్ ఒకసారి ముగ్గురు ఉన్నారని మరోసారి ఐదుగురు ఉన్నారని పొంతనలేని సమాధానం చెప్పి దాటేసి నాడు కానీ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండటం గమనహార్హం .. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేదని గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సెల్ఫోన్లో కె పరిమితమైన ఉపాధ్యాయుడిపై వివర ణ మండ లవిద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ కోరగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ఆదివాసీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**లక్ష్మీదేవిపల్లి, జనవరి 10 - (ప్రభాతవార్త):**
మండలంలోని కొమరంభీమ్ భవన్లో శుక్రవారం ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక, సంక్షేమ సంఘం (ఏఈడబ్ల్యూసీఏ) క్యాలెండర్, డైరీలను పూనెం శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు వర్సా లక్ష్మణ్, పోలెబోయిన.వెంకటేశ్వర్లు, ముడిగ ఎర్రయ్య, తొలెం వెంకటేశ్వర్లు, మలకం సాములు, పూణ్నె సమ్మయ్య, చింత బుచ్చిరాములు, జజ్జర లింగేశ్వరావు, కట్టం వీరేష్, పెండకట్ల రామనాథం, కోరెం వేణుకుమార్, బొల్లి పాపారావు, పెండకట్ల ప్రసాద్, మేకల ఉపేందర్, తాటి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ టౌన్, జనవరి 10 - (ప్రభాతవార్త):**
వైకుంఠ ఏకాదశి ( ముక్కోటి ) సందర్భంగా శుక్రవారం పాల్వంచలోని పలు దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో, బొల్లేరు గూడెంలోని రామాలయంలో, పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, జరిగిన ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పూజారి కాందల సింహాద్రి ఆనంద కుమారాచార్యులు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, కిలారి సుజాత, పాశం నాసరయ్య, గాంధీ, చంద్రశేఖర్, బ్యాంకు వారి, సముద్రాల వెంకటేశ్వర్లు, కేశబోయిన కోటేశ్వరరావు, అంజయ్య, బాడిశ శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలు తెలియజేయండి

**జూలూరుపాడు, జనవరి 10 - (ప్రభాతవార్త):**



వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదారులు క్యూఆర్ కోడ్ను వినియోగించి తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్సై బాదావత్ రవి పేర్కొన్నారు శుక్రవారం సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను అంటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ అధికారి మరియు సిబ్బంది ఫిర్యాదు స్వీకరించే విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసే విషయంలో ఈ చలానా కు సంబంధించిన జరిమానా ఇది ఇచ్చే సమయంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారనే విషయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిపి జితేందర్ అమలుపరిచిన క్యూఆర్ కోడ్ ను వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలు హాస్టల్ ను పరిశీలించిన ప్యానల్ టీం



*మధిర జనవరి 10 ప్రభాత వార్త*

నిరుపేద ప్రతిభా విద్యార్థులకు గురుకులాలు అండగా నిలుస్తున్నాయని, వీటిని వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణాపురంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, ముదిగొండ నందు పానల్ ఇన్స్పెక్షన్ సందర్భంగా టీం లీడర్ గా ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలోని టీం మెంబర్స్ గురుకుల పాఠశాలలో అమలవుతున్న లిప్ ప్రోగ్రాం, ఉపాధ్యాయుల బోధనా రికార్డులు, విద్యార్థుల ప్రగతి పత్రాలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అమలవుతున్న తీరు, విద్యార్థుల భోజన మెనూ తదితర వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పానల్ టీం చేసిన సూచనలు తప్పనిసరిగా అమలు చేస్తామని, మార్చిలో జరగబోయే 10వ తరగతి ఇంటర్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి, బి వి బి ఎస్ ఎం శర్మ , ఎం వరప్రసాద్ , సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు , చేడే శ్రీనివాస్ ఫిజికల్ సైన్స్, జ్ఞానేశ్వరాచారి, మహమ్మద్ సుకర్ణ షరీఫ్ సోషల్ సబ్జెక్ట్ పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం పానల్ రిపోర్ట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి, ఖమ్మం కు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ టి రాములు, గురుకుల పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధురాలకు బియ్యం నిత్య అవసర సరుకులు పంపిణీ



*చింతకాని జనవరి 10 ప్రభాత వార్త....*

భాగ్యులకు అనాధలకు అండగా ఉండి వారికి సేవ చేయటం ఎంతో అభినందనీయమని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన వజ్రాల భారతమ్మ ( 80) నిరుపేద వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పూట గడవని పరిస్థితి ఎదుర్కొంటు ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి తనదైన శైలిలో మానవత్వం చాటుకున్నారు... ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ పందిళ్ళపల్లి గ్రామంలో తన మిత్రుల ద్వారా భారతమ్మ పరిస్థితి తెలుసుకొని వృద్ధురాలికి బియ్యం తో పాటు నిత్యవసర సరుకులను అందజేయడం హర్షించదగిన విషయం అన్నారు రానున్న రోజుల్లో ఆమెకు సహాయం చేస్తూ అండగా ఉండలని ఆయన అన్నారు తినటానికి తిండిలేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులకు అనాధలకు సేవ చేయటం అనేది తనకు చాలా ఇష్టమైనదని మండలంలో ఇలాంటి పరిస్థితులు ఎక్కడ ఉన్న వారి దగ్గరికి వెళ్లి తనకు తోచిన ఆర్థిక సాయం చేస్తుంటానని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన కొండా గోపి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూనే ఇటువంటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలవడం గొప్ప లక్షణం అన్నారు వృద్ధురాలికి సహాయ సహకారాలు అందించిన కొండా గోపికి పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోరుపల్లి శ్రీనివాసరావు ఆయా గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పతంగుల పండగ



*మధిర జనవరి 10 ప్రభాతవార్త*

కృష్ణాపురం గ్రామంలో నిర్వహించబడుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో సంక్రాంతిని పురస్కరించుకొని హెచ్ఎం రేగండ్ల శ్రావణి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు పతంగుల పండుగ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ శిదివి సిహెచ్ రాంబాబు పాఠశాలకు విచ్చేసి మన సంస్కృతి,సాంప్రదాయాలను గౌరవిస్తూ భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా పాఠశాలలో వినూత్నంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించడం అభినందనీయమన్నారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సుష్మ , రాజు, తేజస్విని పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి లో నీటి సరఫరా

*చింతకాని జనవరి 10 ప్రభాత వార్త..*

పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు దేవరపల్లి దేవిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు సుధాకర్ రెడ్డి గ్రామ ప్రజల అవసరాలకు ,వివాహాది శుభకార్యాలు, గ్రామపంచాయతీ మొక్కల పరిరక్షణకు ట్యాంకర్లకు ఉచితంగా నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన..బోరు మోటర్ ను శుక్రవారం ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి ప్రారంభించారు.. నీటిని ఉచితంగా అందించడం పట్ల సుధాకర్ రెడ్డినీ పలువురు అభినందించారు. నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు, ం వల్లా వెంకటేశ్వర రెడ్డి, వాకా వీరారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు, మండే చంద్రయ్య పాల్గొన్నారు.

## భరత్ విద్యాసంస్థలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



*మధిర జనవరి 10 ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలను సాంప్రదాయాలను ప్రస్పుటించే విధంగా ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకట రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి పాలు పొంగించి రంగ వల్లుల పోటీలలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు భోగిపళ్ళు కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. భోగి మంటలను వెలగించి సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, నాగరాజు, పాషా అజీమ్, భవాని, శశికళ, రాజేశ్వరి, స్వాతి, రమ్య, లావణ్య, పద్మశిల్ప, ధనూష, రాజ్యలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రావినూతలలో ముగ్గుల పోటీలు

*బోనకల్. ప్రభాతవార్త,,*

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ , దుగ్గి హనుమంతరావు అండ్ అదర్స్, రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి సంక్రాంతి సంబరాలు కానుకగా ముగ్గుల పోటీలు నిర్వహించినారు రావినూతల గ్రామంలో మహిళలు చిన్నారులు పాల్గొని సంక్రాంతి ముగ్గులు గంగిరెద్దులు చెరుకు గడలు గాలిపటాలతో, గ్రోమోర్ కంపెనీల లోగోలతో అంగరంగ వైభవంగా మహిళలు ముగ్గులు రంగవల్లులు వేసినారు . మహిళలు సుమారు 80 మంది పాల్గొన్నారు వీరిలో మొదటి బహుమతిగా భానోతు శైలజ, రెండవ బహుమతిగా గుగులోతు కళ్యాణి, మూడవ బహుమతిగా బానోతు స్వప్న, నాలుగవ బహుమతిగా ఎరగని జ్యోతి బహుమతులు గెలుచుకున్నారు, మరియు ప్రతి ఒక్కరికి ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినారు. కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఖమ్మం జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ పుప్పాల ఫణి రామ్ కుమార్, జూనియర్ అగ్రోమిస్ట్ బత్తుల వెంకటేష్, దూదిమెట్ల మధుసూదన్ రావు, గుత్తా నాగేశ్వరరావు, చెన్నా లక్ష్మీ నితిన్, మరియు రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు జోనీబోయిన గురవయ్య , దొండపాటి సత్యనారాయణ , చేబ్రోలు మల్లికార్జునరావు, కొమ్మినేనిఉపేంద్ర, ఎరగని నాగరాజు, గుగులోతు నరేష్, వట్టికొండ రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినారు

## బిజెపి మండల అధ్యక్షురాలుగా తాళ్లూరి మోనిక

*బోనకల్. ప్రభాతవార్త,,*



తాళ్లూరి మోనిక సురేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల అధ్యక్షురాలుగా నన్ను నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మరియు ఖమ్మం జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అనటానికి ప్రత్యక్ష ఉదాహరణగా తన నియామకమే ఒక ఎగ్జాంపుల్ అని చెప్పారు, దళిత మహిళనైన నన్ను జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మండల అధ్యక్షురాలుగా నియమించటం చాలా గర్వకారణంగా ఉందని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దినదనాభివృద్ధి చెందుతుందని అదే విధంగా బోనకల్ మండలంలో గ్రామ గ్రామాన ప్రతి పోలింగ్ బూత్ లో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు

## మహాదేవపురం లిఫ్ట్ పనుల పరిశీలన

*మధిర జనవరి 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మహాదేవపురం గ్రామ సమీపంలో వైరా పై నిర్మాణం చేపడుతున్న లిఫ్ట్ పనులను ఇరిగేషన్ అధికారులు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ ప్రాంతంలోని రైతాంగానికి సుమారు 1000 ఎకరాల భూమిని సాగు చేసేందుకు ఉపయోగపడే విధంగా ఈ లిఫ్ట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. కాగా లిఫ్ట్ పనుల పురోగతిపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాలతో శుక్రవారం పరిశీలించారు. ఈ లిఫ్టు ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నదని ఇరిగేషన్ శాఖ డీఈ నాగబ్రహ్మం తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ఏ రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, ఆదూరి శ్రీనివాస్ తదితరులు పరిశీలించారు.

## ప్రజలందరికీ దేవుని ఆశీస్సులు ఉండాలి...

*చింతకాని జనవరి 10 ప్రభాత వార్త...*

.ప్రజలందరికీ దేవుని ఆశీస్సులు ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ ఆకాంక్షించారు మత్కేపల్లి నామవరం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు భాస్కర్ గౌడ్, వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ముక్కోటి ఏకాదశి దేవుని ఊరేగింపులో పాల్గొని భగవంతుని ఆశీర్వాదం తీసుకోవాలన్నారు మత్కేపల్లి గ్రామ ప్రజలందరికీ ఈ దేవుని ఆశీస్సులు ఉండాలని వారన్నారు అంతేకాకుండా త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డ్స్ ,ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ప్రజల దగ్గరికి చేరుతాయని వారు అన్నారు

# కొత్తగూడెం ఎయిర్‌పోర్టు స్థల పరిశీలనకు కేంద్రం బృందం రాక

**- 20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన**
**- కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లో పర్యటన**
**- బృందం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు**
**- విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు**
**- మారనున్న జిల్లా రూపురేఖలు**
**- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి**

**కొత్తగూడెం, జనవరి 10 – ప్రభాతవార్త:**

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ గౌరవ మంత్రి ర్రామ్మోహన్ నాయుడుని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

**– 20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**– విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న**



**కొత్తగూడెం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు. విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రహదారులు, భవనాల శాఖ మంత్రి గౌరవ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# వైరా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఒక రాత్రిలో 99 రిజిస్ట్రేషన్లు




**ఎల్ఆర్ఎస్ నిబంధనను ఉల్లంఘించిన రిజిస్ట్రార్**

**సబ్ రిజిస్ట్రార్‌పై మంత్రి పొంగులేటి సీరియస్**

**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేస్తున్న రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ అధికారులు**

**వైరా, జనవరి10,ప్రభాతవార్త:**

వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారింది. రాత్రి సమయంలో జరిగిన రిజిస్ట్రేషన్లు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో కలకలం సృష్టిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఈ కార్యాలయంలో ఒకరోజు రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ ఆమోదం పొందని స్థిరాస్తి ప్లాట్‌లకు 99 రిజిస్ట్రేషన్ చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థకు సరిహద్దుగా ఉండే వైరా పురపాలక సంఘంతో పాటు కొణిజర్ల మండలం పరిధిలో స్థిరాస్తి వెంచర్లు ఉన్నాయి. వీటిలో కొన్ని ఎల్ఆర్ఎస్ పథకానికి దరఖాస్తు చేసిన ఉండగా అనుమతులు ఇంకా రాలేదు. అయినప్పటికీ క్రమబద్ధీకరణ అనుమతులు లేని ప్లాట్లకు సబ్ రిజిస్ట్రార్ ఏకంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం



ప్రభుత్వ ఆదాయాన్ని గండి పడేవిధంగా రిజిస్ట్రేషన్ చేయడం చర్చనీయాంశమైంది. ఖమ్మం వైరా ప్రధాన రహదారిలో స్థిరాస్తి వ్యాపారానికి మంచి డిమాండ్ ఉంది. కొణిజర్ల మండలంలోని తనికెళ్ల, అమ్మపాలెం తదితరులు వెంచర్లు వెలిశాయి. వైరా, కొణిజర్ల మండలాల్లో కొన్ని వెంచర్లు సరైన నిబంధనలు పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు ఉల్లంఘించి లావాదేవీల అనుమతి లేని లేఅవుట్లలో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు ఉల్లంఘించి లావాదేవీలు అనుమతి లేని అవుట్‌లోని స్థలాల రిజిస్ట్రేషన్లు చేయకుండా ప్రభుత్వం పలు నిబంధనలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేని లే ఔట్‌లోని స్థలాల రిజిస్ట్రేషన్లు చేయకుండా ప్రభుత్వం పలు నిబంధనలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేకుండా ఉన్న లేఅవుట్లు క్రమబద్ధీకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్య చేపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 25లక్షల దరఖాస్తులు పరిశీలనలో ఉండగా ఇప్పటివరకు 4.55క్షల దరఖాస్తులను పరిశీలన పూర్తి చేశారు. పట్టణ ప్రణాళికకు అనుగుణంగా ఉన్నాయి. డిటిసిపి రేరా తదితర అనుమతులు పొందిన స్థిరాస్తులను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అయితే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు మాత్రం నిబంధనలు తోసిపుచ్చి ఎల్ఆర్ఎస్ లేని వాటికి గుట్టుగా రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి జరిగిన రిజిస్ట్రేషన్లు నిబంధనల ఉల్లంఘనపై శాఖ అధికారులను ఆరా తీసిన అనంతరం వైరా సబ్ రిజిస్ట్రార్‌ను ఫోన్ చేసి తీవ్రంగా మండిపడినట్లు స్థానికులు తెలిపారు. మరోవైపు మంత్రి శాఖలో ప్రక్షాళన ప్రారంభించి ఇప్పటికే దిగువస్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారుల బదిలీలు పూర్తి చేశారు. ఎక్కువ కాలం ఒకే చోట పనిచేసిన వారిని బదిలీ చేశారు. ఆధునిక సాంకేతికతతో పారదర్శక సేవలు అందించేందుకు ఇటీవల చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇలా జరగడంపై మంత్రి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.

వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రిపూట జరిగిన రిజిస్ట్రేషన్‌లపై స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఎలా నిబంధనలు ఉల్లంఘించారు తదితర అంశాలపై విచారణ జరిపి నివేదిక అందించాలని డిఐజి డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్‌ని శాఖ కార్యదర్శి కమీషనర్ జ్యోతి బుద్దా ప్రకాష్ ఆదేశించారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

## అదనపు కలెక్టర్ డా. శ్రీజ

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

*ఖమ్మం జనవరి 10, ప్రభాత వార్త :*



రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని జాతీయ రహదారులు, మెయిన్ రోడ్డులలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మార్క్ చేసుకొని, ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలి అనే విషయమై మ్యాపింగ్ చేయాలని, యాక్సిడెంట్ స్పాట్ సమీపంలోని ఆసుపత్రులలో కనీస అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 కు ఫోన్ చేయాలని, దీనిపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్, బస్ బే ల వద్ద ఆపేలా డ్రైవర్లకు సూచనలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రభుత్వంలోని డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ వచ్చేందుకు ఆటో అడ్డ వద్ద ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు ఉంటే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, డిపిఓ ఆశాలత, డిఎం హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్టీవో వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాసులు, విద్యా శాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డా. రాంబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ ఇన్ఫో లో సంక్రాంతి వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 10, ప్రభాత వార్త:*



స్థానిక వి.డి.ఓస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో సంక్రాంతి వేడుకలు శుక్రవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి, నవధాన్యాలు, బంతిపూలు, పసుపు, కుంకుమలతో అలంకరించారు. పాఠశాల డైరక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్ నీలిమ, కె. శ్రీధర్రావు భోగిమంటలు వెలిగించి వేడుకలు ప్రారంభించారు. మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పిత్రు దేవతల దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో జరుపుకుంటారని ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపల్ టి. గోపాలకృష్ణ. ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు


*ఖమ్మం విద్యా విభాగం జనవరి 10, ప్రభాత వార్త:*



ఖమ్మం సారధి నగరంలో ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో సందడి చేశారు. భూక్య పెర్జిత్ విరాజ్ హరిదాసు గెటప్ లో ఆకట్టుకున్నాడు. పాఠశాల ప్రిన్సిపాల్ స్నేహప్రియ, డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకున్న జనసేన అధ్యక్షులు

*రఘునాధపాలెం జనవరి10 ప్రభాత వార్త*



ముక్కోటి ఏకాదశి సందర్భంగా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామం నందు శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామిని ఆలయం నందు. జనసేన మండల అధ్యక్షుడు సచ్చు స్రవంత్ ఖన్నా దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చుకులు ముడుంబు మురళీ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

# జగ్జత్ సింగ్ కు మద్దతుగా సీపీఎం ప్రదర్శన

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 10 ప్రభాత వార్త*



రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలి లని డిమాండ్ చేస్తూ, పంజాబ్ సరిహద్దులో ఖనేరీలో 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ దల్లెవాల్ కు మద్దతుగా శుక్రవారం దిశిలీ పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన సుందరయ్య భవన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రపంచ బ్యాంకు విధానాలు, మరియు కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలు ఫలితంగా భారత్ దేశం వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందటం లేదు అని విమర్శించారు. అంబానీ కోసం, ఆదానీ కోసం బడా ప్రపంచ పారిశ్రామికవేత్తలు కోసం మోడీ 24 గంటలు పని చేస్తున్నారు అని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాపాడటానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని, ఈ దేశంలో రైతులు ఆత్మహత్య చేసుకోనే విధంగా మోడీ విధానాలు వున్నాయి అని ఆరోపించారు . మూడు రైతు చట్టాలను కార్పొరేట్ సంస్థలు కోసం తెచ్చారని ఇవి అమలు అయితే రైతులు ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బ తిని దేశం దివాలా తీయడం ఖాయం అని ఆరోపించారు. దేశంలో వున్న రైతులు బాగుపడాలని నిరవధిక దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ కు ఏమైనా జరిగితే మోడీ భాద్యత వహించాలని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపు ను ప్రారంభించిన కార్పొరేటర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 10 ప్రభాత వార్త*



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 42వ డివిజన్ లో 23వ నంబర్ రేషను షాపును డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పాకలపాటి విజయ నిర్మల శేషగిరి గారుప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వద్దెబోయిన నరసింహ రావు గారు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్ గ్రేషియా

*క్రైమ్ ఖమ్మం జనవరి 10 ప్రభాతవార్త :*



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ కంట్రోల్ రూమ్ కానిస్టేబుల్ హెచ్ కోకియా కుటుంబానికి శుక్రవారం ఎక్స్రే షియాను అందజేశారు విధి నిర్వహణలో అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ కు రావలసిన భద్రత చెక్కు ఎనిమిది లక్షలు జిల్లా జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శాఖా పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని వారిని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.

# పుచ్చకాయల వ్యాపారికి రూ 6500ఫైన్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 10 ప్రభాత వార్త*



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మమతా రోడ్డ లో వీధి వ్యాపారులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉపయోగిస్తు, రోడ్డు మీద గార్బేజ్ వేస్తున్నందున ఆ డివిజన్ సంబంధించి జవాన్, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య అది గమనించి అట్టి వ్యాపారులకి 6500 జరిమానా విధించడం జరిగినది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య మాట్లాడుతూ.. రోడ్లపై వ్యర్థాలు వేసిన, సింగిల్ యాస్ ప్లాస్టిక్ వినియోగించిన వారికి భారీ ఫైన్ విధించడం జరుగుతుందని సాంబయ్య ప్రభాత వార్తకు తెలిపారు.

# 23వ డివిజన్ ముగ్గుల పోటీలు

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 10 ప్రభాత వార్త*



ఖమ్మం నగరంలోని 23 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బు ఆద్వర్యంలో సంక్రాతి పండగ సందర్భంగా ముగ్గులు పోటిలు, మోహంది పోటిలను మహిళలకి నిర్వహించడం జరిగింది. కార్పొరేటర్ షేక్ మక్బుల్ గారు, జాల్లా మహిళా నాయుకురాలు కోల్లు పద్మ, ప్రచార కార్యదర్శి షకినా మాట్లాడుతు.. మాజిమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రి గా ఉన్నప్పుడు ఖమ్మం అబివృద్ధి సంక్షేమం కోసం చేసిన సేవని, ఏఎస్ఆర్ కాలేజీ అబివురుద్ది, అందుల పార్కు, కళ్యాణలక్ష్మీ షాదిముభారక్ పదకాలు, డబుల్ బెడ2రూం ఇండ్లు, ముస్తాఫా నగర్ సెంటర్ అబివురుద్ది, నగర సుందరికరణ, సెట్రల్ లైటింగ్, కోత్తబస్టాండ్, లకారం తిగెల వంతెన, ఐటి హబ్, సమికృత జిల్లా కలేక్టేట్, ఇంటి ఇంటికి మిషన్ భగేరథ నీళ్ల అందించి హైదరాబాద్ తర్వాత సెకండ్ స్థానం లో ఖమ్మం నగరాని నిలిపిన నాయుకుడు మన పువ్వాడ అజయ్ కుమార్ అని ఇప్పుడు తులం బంగారం ఊసేలేదూ, ఆసరా పింఛన్లు పెంచలేదు అని ఈసందర్భంగా నాయుకులు మాట్లాడుడుటం జరిగింది. ఈ కార్యక్రమం లో 21 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి షేక్. ఉస్మాన్, మహిళా కమిటీ శైలజ, 23వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయుకులు అజ్జు,లాల, సలీం, కరిముల్లా, ఖయ్యుమ్, సలిమా బేగం, ఝాన్సీ రాణి, శ్రావణి, విమల తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఎంఎస్ కాంట్రాక్టు వర్కర్ల అగ్రిమెంట్ తక్షణమే చేయాలి

**- సింగరేణి కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి మధు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ కాంట్రాక్టు వర్కర్ల అగ్రిమెంట్ తక్షణమే చేయాలని సింగరేణి కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటు ముందు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అగ్రిమెంట్‌ను కావాలనే ఏరియా సింగరేణి అధికారులు ఆలస్యం చేస్తున్నారన్నారు. చర్చలుచేసేందుకు లేబర్‌ఆఫీసర్ వద్ద సింగరేణి యాజమాన్యం, కాంట్రాక్టర్ హాజరుకావట్లేదన్నారు. ఇప్పటికే అనేకమార్లు అగ్రిమెంటు చేయాలని వినతిపత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా రీజనల్ లేబర్‌కమీషన్ వద్దకు చర్చలకు సింగరేణి యాజమాన్యం, కాంట్రాక్టరు కార్మికుల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గద్దల శ్రీనివాసరావు, సత్రపల్లి సాంబశివరావు, టి.కృష్ణయ్య, బాలకృష్ణ, సత్యనారాయణ, ముత్తారావు, పూర్ణ, రవి, వెంకటరెడ్డి, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*



మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గులపోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ప్రత్యేకత, సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన స్ఫూర్తి, గీతాంజలి, లావణ్య, శ్రీపూజ, సింధులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీవో జి.రవి, సూపరింటెండెంట్ టిఎస్.జ్యోతిరాణి, ఇన్వకార్, ఏటీవోలు జీవీ.కృష్ణారావు, ఏ.నర్సయ్య, ఎం.శ్రీనివాసరావు, వేణుగోపాలనాయుడు, రాజేందర్, పూర్ణచందర్‌రావు, నరేష్, దేవకరుణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ భూసర్వేయర్‌ను నియమించాలి

**- మణుగూరు మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*



మణుగూరు రెవెన్యూశాఖలో పర్మినెంటు భూసర్వేయర్‌ను నియమించాలని మణుగూరు మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు సోలం హరిశంకర్ కోరారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో జరిగిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు రెవెన్యూశాఖలో పర్మినెంటు భూసర్వేయర్ లేకపోవడం వలన భూసమస్యలు పరిష్కారం కాకుండా ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. ప్రతిరోజు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే మణుగూరుకు సర్వేయర్‌ను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మడి రమేష్, జి.కోటి, కె.ప్రవీణ్, ఎం.ప్రవీణ్, జి.రాము తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*

మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్2025ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి.నాగశ్రీ, యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.ఐలయ్య, ఎస్కె.మీరాహుస్సేన్, పూనెం నాగేశ్వరరావు, టి.విజయలక్ష్మి, కృష్ణమూర్తి, కుమారస్వామి, వెంకటేశ్వరరెడ్డి, జ్యోతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సరైన రక్షణ చర్యలు లేకపోవడంతోనే ప్రమాదాలు

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఆఫ్‌లోడింగ్ పనులు నిర్వహించే కంపెనీలు సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల పీకేఓసీ-4లో పనులు నిర్వహిస్తున్న దుర్గా ప్రైవేటు కంపెనీలో పనిచేసే కార్మికుడు, పకేఓసీ-2లో పనులు నిర్వహిస్తున్న వీపీఆర్ ప్రైవేటు కంపెనీ కార్మికుడు ప్రమాదాల భారినపడి ఆస్పత్రిలో ఉన్నారని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం తక్షణమే ఆఫ్‌లోడింగ్ ప్రైవేటు కంపెనీలలో జరిగిన ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి ప్రైవేటు కంపెనీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. సరైన రక్షణచర్యలు లేకపోవడంవల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి ప్రైవేటు కంపెనీల నిర్వాహకులే పూర్తిబాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు ప్రైవేటు కంపెనీల్లో రక్షణచర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*

మణుగూరు విద్యుత్ ఉపకేంద్రం నుంచి వచ్చే 11కేవీ సుందరయ్యనగర్ ఫీడర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల నేపథ్యంలో 11కేవీ ఫీడరులో శనివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మణుగూరు విద్యుత్‌శాఖ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుట్టమల్లారం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉదయం 9గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫార్ములా ఈ కేసులో నిందలే తప్ప నిజాలు లేవు

**అశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ.**

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 10.*



ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేస్తున్నది ఉద్దేశపూర్వకమే అని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకనే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నాయకుల పై నిరాధారమైన నిందారోపణలు చేస్తుందే తప్ప నిజాలు ఎంత మాత్రం లేవని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్ర ఖండించారు. కాంగ్రెస్ సర్కార్ కేటీఆర్ పై మోపిన అబద్దాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాట తప్పుతూ, ప్రతీ హామీని విస్మరిస్తూ కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మళ్ళీ మళ్ళీ నిరూపించుకుంటుంది అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దెల రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శి సుంచు రామ్మూర్తి, యూత్ నాయకులు శెట్టిపల్లి శేఖర్ ఇసంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధనసరి సూర్యం రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీనేత వెలగపల్లి జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :*



పినపాక అసెంబ్లీ, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎంతో కష్టపడి కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం పనిచేసిన ధనసరి సూర్యంకు రాష్ట్రస్థాయిలో కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని మణుగూరు ఏరియా సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ అధ్యక్షులు వెలపల్లి జాన్ కోరారు. ఆయన శుక్రవారం మణుగూరులోని బ్రాంచి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలపడటానికి, భారీమెజార్టీ రావడానికి ప్రధాన కారణం ధనసరి సూర్యం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం యువతకు పదవులిచ్చి ప్రోత్సహించాలన్నారు. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని, ఖచ్చితంగా నామినేటెడ్‌పోస్టు ధనసరి సూర్యంకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పి.నారాయణ, బి.రాజలింగు, ప్రసాద్, కోటేశ్వరరావు, సతీష్, భీమరాజు, వీరభద్రం, షబాణ, వెంకన్న, రవి, వీర్రాజు పాల్గొన్నారు.

## ఎమిలీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 10:*



అశ్వాపురం లోని ఎమిలీ పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి వివరిస్తూ ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులు, వ్యవసాయదారుల కుటుంబంలో సంతోషించే కాలం ఈ సంక్రాంతి పండుగ సమయం అని పెద్దల నుంచి సాంప్రదాయంగా వస్తున్న ఈ పండుగలను ప్రత్యేకంగా జరుపుకోవాలని, పూర్వ వైభవాలను తలపించే విధంగా ప్రతి కుటుంబం లో చేసుకోవాలని సాంప్రదాయాలను మరవద్దని, ప్రతి కుటుంబం పాడిపంటలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

*అశ్వాపురం, జనవరి 10, ప్రభాతవార్త.*

మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి, వేడుకలు, సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులతో భోగిమంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాట్లు, పండుగలు గుర్తుండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నది..

## క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కోరం..

*ఇల్లందు, జనవరి 10, ప్రభాతవార్త:*
మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద గల హోండా షోరూంలో జరిగిన మున్నూరు కాపు సంఘ 2025 సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు కుల సంఘ సభ్యులు ఐక్యంగా ముందుకు రావాలన్నారు. కాపు కుల సంఘానికి సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల సేకరణ కు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పింగళి నరేష్, ఆవుల శ్రీనివాస్, చందర్ రావు, కొక్కు నాగేశ్వరావు, ఎస్. రంగనాథ్, దంతాల ఆనంద్, పగడాల చందు తదితరులు ఉన్నారు.

**మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి:**

**ఇల్లందు అర్బన్,** : మున్నూరు కాపు కులస్తుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఇక్కడ హోండా షో రూమ్ లో జరిగిన ఇల్లందు మున్నూరు కాపు సంఘ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల సంఘాలను ఏర్పాటు చేసుకొని వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. పేద కులస్తులు అన్ని విధాలుగా సంఘం ఆదుకోవాలని కోరారు. మున్నూరు కాపు కుల కమ్యూనిటీ నిర్మాణం కోసం స్థల ఏర్పాటు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మున్నూరు కాపు కులస్తులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగళి నరేష్, ఆవుల శ్రీనివాస్, కోశాధికారి ఆకుల చందర్‌రావు, పాలెపు ఆనంద్, కొక్కు నాగేశ్వర రావు, ఎస్. రంగనాథ్, దంతాల ఆనంద్, తోట లలితా శారదా, కటకం పద్మావతి, చిల్లా భారతి, సత్యం, కామిశెట్టి దుర్గారావు, పగడాల చందు, చిల్లా శ్రీనివాస్, కలవల సుధాకర్, పెద్దినేని రామ కృష్ణ, పెద్దినేని హరినాథ్ బాబు, కూతురు అరుణ్, రాజూరి వైశాక్, కొక్కు సరిత, రాఘ వరపు రాకేష్, పోతునూరి మాధవరావు, ఓం ప్రకాష్, రాజ శేఖర్, కంకిపాటి రామారావు, పులి సైదులు, కోం డ నారాయణ, బత్తుల రాధాకృష్ణ, దాస్యం సురేంద్ర బాబు, గంగారపు శేషు, ఉమా, ఆము దాల సతీష్, కనపర్తి అంజిబాబు, ప్రేమ్, సృజన్, సత్యనారాయణ,సమ్మయ్య పాల్గొన్నారు.



# అటవీ సంపద జిసిసికే విక్రయించాలి దళారుల నమ్మొద్దు మోసపోవద్దు

*గుండాల, ప్రభాతవార్త :*
గుండాల అటవీ సంపద అయిన చిల్లగింజలు. ముష్టి గింజలు. ఇతర అటవీ సంపదను గిరిజన సహకార సంస్థకే విక్రయించాలని దళారులకు అమ్మి మోసపోవద్దని ఇల్లందు డివిజన్ గిరిజన సహకార సంస్థ మేనేజర్ ఎస్ నరసింహారావు కోరారు. శుక్రవారం గుండాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గుండాల మండలంలో అన్నపురెడ్డిపల్లి ఇతర మండలాల నుండి వచ్చి దళారులు ఆదివాసీల నుండి ముష్టి గింజలను ఎక్కువ ధర చూపిస్తూ తూకాల్లో మోసం చేస్తూ దగాకు పాల్పడుతున్నారని వారి నమ్మొద్దని గిరిజన సహకార సంస్థ కిలో ముష్టి గింజలకు 75 రూపాయలు చెల్లిస్తుందని గిరిజన సహకార సంస్థలోనే అమ్మకాలు చేయాలని కోరారు. దళారులను గుండాల మండలం మోదులగూడెం వద్ద పట్టుకొని పోలీసులకు అప్పగించామని ఆదివాసీ ప్రజలు దళారుల నమ్మకుండా నేరుగా జిసిసికే అటవీ సంపద విక్రయించాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో జిసిసి మేనేజర్ పగడయ్య తదితరులు పాల్గొన్నారు



## మనిషి జీవితానికి ఆరోగ్యమే ప్రధానం

*ఇల్లందు, జనవరి 10, ప్రభాతవార్త:*
ప్రతి మనిషి జీవితానికి ఆరోగ్యమే ప్రధానమని ఐయంసి క్రౌన్ అంబాసిడర్, కోచ్, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు చెన్న గోపి అన్నారు. శుక్రవారం ఇల్లందు ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆయుర్వేద చికిత్స పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐయంసి ప్రోడక్స్ ద్వారా ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. మనిషికి ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలంటే ఆయుర్వేద వైద్యమే శ్రేయస్కరమని సూచించారు. రోగాలు వస్తే యునానీ వైద్యానికి మక్కువ చూపుతున్నారని, అక్కడ ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఆయుర్వేదం వైపు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇంగ్లీష్ వైద్యానికి సమయం కేటాయిస్తూ, ఆయుర్వేద వైద్యం చికిత్సకు వచ్చేసరికి తమ జబ్బు ఎప్పుడు నయం అవుతుందని ఓపిక లేకుండానే అడుగుతున్నారని అన్నారు. ఆయుర్వేద ఉత్పత్తుల వాడకం వలన భవిష్యత్ లో ఎలాంటి జబ్బులు రావని స్పష్టం చేశారు. అనంతరం వైద్యుడు చెన్న గోపిని ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఐ ఎం సి ప్రతినిధులు స్వర్గం కోటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీరంగం జయంత్, అయ్యప్ప, గుర్రం రాజేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు ప్రభుత్వ జేబీఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గాయత్రి పరివార్ మహిళా కార్యకర్తలు శ్రీమతి వర్షా ఖండేల్వాల్ రంజనా గోయల్ జ్ఞాపికలు బహుకరించారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ విద్యతోపాటు ప్రతిభను ముగ్గుల ద్వారా ప్రదర్శించినందుకు సంతోషం వ్యక్తం చేశారు గాయత్రి పరివార్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ బహుమతులు గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు ధైర్యంవిడవకండి సాహిత్యాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శర్మ ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీయులు విద్యార్థులు విద్యార్థినీలు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
నేడు ఇల్లందులో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. 33/11కేవి ఇల్లందు ఉపకేంద్రము నందు అత్యవసర మరమ్మతులు చేరునట్లు పేర్కొన్నారు. ఉదయం 08:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయునట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## 12న మహిళలకు ముగ్గుల పోటీలు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఈనెల 12న నిర్వహించబోయే సంక్రాంతి ముగ్గుల పోటీలను టేకులపల్లిలోని మహిళా మణులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పోటీలో పాల్గొనే మహిళలు కేవలం సంక్రాంతి పండుగకు సంబంధించిన ముగ్గులు మాత్రమే వేయాలని, పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి నెంబర్ తో పాటు ముగ్గ వేయాల్సిన బాక్స్ కేటాయించడం జరుగుతుందని, వారికి కేటాయించిన బాక్స్ లో మాత్రమే ముగ్గ వేయాలని, ముగ్గులు వేసే మహిళలు ఎవరి ముగ్గుల కలర్స్ వారే తెచ్చు కోవాలని, ముగ్గులు వేసేటప్పుడు ఎటువంటి పరికరాలను ఉపయోగించరాదనీ కేవలం చేతితో మాత్రమే వేయాలని, ముగ్గ వేయడానికి సమయం 40 నిమిషాలు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ పోటీలు టేకులపల్లి మండలంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ ఆవరణంలో ఆదివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు



*టేకులపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:*
మన సంస్క ృతి సాంప్రదాయాలు పండుగలు ప్రాధాన్యత, నిర్వహణ తీరును భావి భారత పౌరులకు కళ్ళకు కట్టినట్లు చూపించే విధంగా శుక్రవారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, భోగి మంటలు వేశారు. పొంగల్ వండారు... భోగి పళ్ళు పోసి విద్యార్థులను ఆశీర్వదించారు. సందడి సందడిగా సాగిన ఈ సంబురాలు విద్యార్థులను ఉల్లాస పరిచాయి. స్కూల్ హెచ్ఎం ఎం. జ్యోతి రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, ఎస్జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, టీచర్ జర్పుల పద్మ, భవిత కేంద్రం టీచర్ నీరజ శరోన్, సీఆర్పి అబ్బయ్య, ఎండీఎం వర్కర్లు సరోజ, పార్వతి, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. హరిదాసుల వేష ధారణ లో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రకటించాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఖాతారు చేయకుండా తమ ఇష్టానుసారంగా సెలవులు ప్రకటించుకొని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ తెలిపారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సెలవులు ప్రకటించి ప్రైవేట్ ఉపాధ్యాయులను స్కూలుకు హాజరుకావాలని లేకుంటే మీ జీతభత్యాలలో కోత విధించడం జరుగుతుందని ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేసి సెలవుల సమయంలో కూడా విద్యాసంస్థలలో ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులను స్కూలుకు హాజరు కావాలనే ఆంక్షలతో మహిళా టీచర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఎందుకంటే విద్యార్థులకు సెలవులు ఇవ్వడంతో వారి పిల్లలు ఇంటి దగ్గర ఉండి మహిళా ఉపాధ్యాయులు స్కూలుకు హాజరు కావడంతో వారు చిన్న పిల్లలు కావడం, ఒంటరిగా ఇంటిదగ్గర ఉండడం వారిని చూసుకునేవారు ఎవరు లేక వారికి ఏం జరుగుతుందో తెలియని భయాందోళనతో మహిళా ఉపాధ్యాయునీలు భయం భయంతో పాఠశాలకు హాజరవుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరించినా జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నామమాత్రంగా తమ విధులు నిర్వహిస్తున్నారంటే అధికారులకి, యాజమాన్యాలకు మధ్య ఎలాంటి ఒప్పందాలు లేకపోలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు అన్నారు. ఇంత నిర్భయంగా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విద్యార్థులకు ఆటంకంతో పాటు ఉపాధ్యాయులను సైతం ఇబ్బందులకు గురి చేసే వారి వైఖరి పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు నోరు మెదపటం లేదని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అనుసరించే విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ అన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆశాల ధర్నా

### ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి




దమ్మపేట, జనవరి 10 (ప్రభాతవార్త): పలు డిమాండ్ల సాధనకై ఆశా కార్యకర్తలు మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ సమస్యలపై పోరాడుతున్న ఆశాల సమ్మె శిబిరాల వద్దకు అప్పటి కాంగ్రెస్ నాయకత్వం వచ్చి మా ప్రభుత్వం రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇప్పుడు వారి ఊసే ఎత్తడం లేదన్నారు. ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బాక లక్ష్మి, సునీత, శారద, తిరుపతమ్మ, నాగమణి, సంధ్య, భాగ్యమ్మ, సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



దమ్మపేట, జనవరి 10 (ప్రభాతవార్త): దమ్మపేట-మండలవల్లి గ్రామాల మధ్య వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. దేవాలయంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉదయం 5గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భక్తులు అనేక మంది ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## వాసవిక్లబ్ అధ్యక్షునిగా బాలగంగాధర్

అశ్వారావుపేట రూరల్, జనవరి 10 (ప్రభాతవార్త): అశ్వారావుపేట వాసవిక్లబ్ అధ్యక్షునిగా సత్యవరపు బాలగంగాధర్ ఎంపికయ్యారు. శుక్రవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షులుగా బాలగంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సమయమంతుల మోహన్‌రావు, ట్రెజరర్‌గా రావికింద కుమార్ రాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, భోగవల్లి రాంబాబు, ముత్తా సుమాకర్, శీమకుర్తి శ్రీనివాసరావు, సమయమంతుల మహేశ్వరావు, జల్లిపల్లి లోక్‌నాద్ గుప్త, దేవరాజ్, ముత్తా సుమాకర్, కోరుకొండ రామ్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి తుమ్మల, ఎంపి రఘురామ్, జారె పర్యటన

దమ్మపేట, (ప్రభాతవార్త): నేడు అనగా శనివారం దమ్మపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపి రామసహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు పర్యటించనున్నారు. ఈ క్రమంలో మండలంలోని కట్కూరు గ్రామంలో హైలెవల్ బ్రిడ్జి శంకుస్థాపనలో, 11గంటలకు పూసుకుంట గ్రామంలో పామాయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారని కావున కాంగ్రెస్ నాయకులు,

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 10 (ప్రభాతవార్త):



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకొని పూజలు చేశారు. తెల్లవారుజామున పురోహితుల మంత్రోచ్ఛారణల మధ్య ఉత్తర ద్వార దర్శనం ఘనంగా జరిగింది. ఈక్రమంలో ఆలయంలో ప్రత్యేక పూజా క్రతువులను నిర్వహించారు.

## కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆవిర్భావ వేడుక జయప్రదం చేయాలి



అశ్వారావుపేట రూరల్, జనవరి 10 (ప్రభాతవార్త): ఈనెల 12న రావులపాలెంలో జరుగు కొబ్బరి అభివృద్ధి బోర్డు 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రైతులు పెద్ద సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలని రైతు సంఘ నాయకులు కోరారు. శుక్రవారం స్థాని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ 1980లో కేరళలో మొదటిసారి ప్రారంభం కాగా తదనంతరం అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నటు తెలిపారు. కొబ్బరి పండించే ఇతర రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణాపై ఇంకా ఏదో వివక్ష కొనసాగుతూనే ఉందని అన్నారు. రాష్ట్రం ఏర్పడి 15ఏళ్ళు అవుతున్నా ఇక్కడ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు కాలేదన్నారు. ఈ క్రమంలో ఆవిర్భావ సభకు తెలంగాణ ప్రాంత కొబ్బరి సాగు చేసే రైతులు ఎక్కువ మంది పాల్గొని తమవాణి వినిపించాలని, పథకాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రైతు సంఘ నాయకులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు కోరారు.

## బార్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

దమ్మపేట, జనవరి 10 (ప్రభాతవార్త):




ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐఎల్‌పిఎ) ద్వారా రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను దమ్మపేట ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సాయిశ్రీ ఆవిష్కరించారు. శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఐఎల్‌పిఎ యొక్క ప్రధాన లక్ష్యాలు న్యాయవృత్తి రంగంలోని ప్రామాణికతలను మెరుగు పరచడం, న్యాయవాదుల హక్కులను రక్షించడం, సమస్యలకు పరిష్కారాలు చూపడం, సామాజిక న్యాయానికి ఊతమిచ్చే విధంగా పనిచేయడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, పిపి శ్రీనివాస్, సోమిశెట్టి శ్రీధర్, కృష్ణ ప్రసాద్, లక్కినేని నరేంద్రబాబు, గొంది మురళి, బాలరాజు, సంధ్యారాణి, సంజయ్, అరుణ కుమారి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు



దమ్మపేట రూరల్, జనవరి 10, (ప్రభాతవార్త): వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానికంగా ఉన్న వైష్ణవ ఆలయంలో భక్తులు తెల్లవారుఝాము నుండే ప్రత్యేక పూజలు గావించారు. స్థానికంగా ఉన్న రుక్మిణీ సత్యభామా సమేత సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో అధ్యక్షుడు పసుమర్తి వీరేశ్వరరావు, కార్యదర్శి పసుమర్తి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయాన్ని ఉత్తర ద్వార దర్శన దిశగా ప్రత్యేకంగా అలంకరించారు. మూలవిరాట్ విగ్రహం తో పాటు ఉత్సవ మూర్తులైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ని ఉత్తర ముఖంగా భక్తులు దర్శించి తరించారు. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మంచు నిండుగా కురుస్తున్నప్పటికీ ఆలయ అర్చకులు శ్రీనివాసా చార్య వేదమంత్ర పుష్పార్చనతో భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. తెల్లవారుఝామునుండి దాదాపుగా మధ్యాహ్నం వరకు భక్తులు ఆలయమునకు సందర్శనగా విచ్చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగములు చేశారు. కార్యక్రమంలో మహాంకాళి సత్యనారాయణ, దారా పాపారావు, కౌతా సూరిబాబు శాస్త్రి, దారా తాతారావు తదితరులు ఉన్నారు.

## గిరిజన ప్రాంతంలో నేడు మంత్రి తుమ్మల , ఎంపి, ఎంఎల్ఏ పర్యటన

దమ్మపేట రూరల్, జనవరి 10, (ప్రభాతవార్త): నేడు మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పర్యటించనున్నట్లు ఎంఎల్ఏ క్యాపు కార్యాలయ ఇన్‌చార్జి వట్టి వెంకట్రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు . గిరిజన ఏజెన్సీ ప్రాంతమైన కట్కూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయనున్నారు. పూసుకుంట గ్రామంలో గిరిజన రైతులకు పామాయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో కూడా రైతులు పామాయిల్ పంట సాగును విస్తరింప చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పాలకులు దృష్టి సారించారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి ,మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

## గోటి తలంబ్రాలకు శ్రీకారం



దమ్మపేట, ఏజెన్సీ ,జనవరి 10 (ప్రభాతవార్త): ప్రతి సంవత్సరం భద్రాచల సీతారాముల కళ్యాణానికి ప్రత్యేకంగా దమ్మపేట నుండి గోటి తలంబ్రాలను గత తొమ్మిది సంవత్సరాలుగా ముక్కోటి ఏకాదశి నాడు ప్రారంభించి హోళీ పండుగ రోజున భద్రాద్రి దేవాలయంలో తలంబ్రాలను అప్పగించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మురహరి గంగ నివాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామం జపిస్తూ గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి విజయకుమారి, ఖండవల్లి అశ్విని, లక్ష్మీ పసుమర్తి వేదకుమారి, కక్కిరాల రాజేశ్వరి, రావూరి లక్ష్మి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



వైరా, జనవరి10,(ప్రభాతవార్త): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం దిద్దిపూడి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి



హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు మాట్లాడుతూ మహిళలు దాగి ఉన్న ప్రతిభను ముగ్గుల పోటీలు వెలికితీస్తాయని వారన్నారు. మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ చంద్రావతి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వైరా నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఉత్సాహంగా జరుపుకోవాలని ఆమె తెలిపారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. ఈ పోటీలకు 65 మంది హాజరయ్యారు. అనంతరం ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఐదుగురుకు కన్సొలేషన్ బహుమతులను నిర్వాహకులు అందించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ముగ్గుల పోటీలను జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావుపరిశీలించారు. న్యాయ నిర్ణేత భారతి పోటీదారులను ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత కన్యదారి హనుమాయమ్మ, షేక్ లాల్‌మహ్మద్, 15వ వార్డు కౌన్సిలర్ గుడిపుడి సురేష్, మాచర్ల నాగభూషణం, ఎస్.వాసవి, ఏదునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కన్నుల పండుగగా వైకుంఠరదాముని దర్శనం





వైరా, జనవరి10,(ప్రభాతవార్త): వైరా పట్టణంలోని శ్రీకోదండ రామాలయం శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఐదు గంటలకు వైకుంఠనాధుని ఉత్తర ద్వార దర్శనం కన్నుగల పండుగగా భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించి మేళతాళాలు బాజా భజంత్రీలు మధ్య రామాలయం నుంచి ఉత్తర ద్వారం వైపు స్వామిని తీసుకొని వచ్చారు. సరిగ్గా శుక్రవారం ఐదు గంటల సమయంలో స్వామి వారు వైకుంఠ రామునిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామ నామంతో రామాలయం పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. అందుకు అనుగుణంగా దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో దీపాలంకరణ చేశారు. ఈ ఏకాదశి నాడే వైకుంఠంలోని విష్ణుమూర్తి వారు అంతరంగిక ద్వారాలు తెలుసుకున్నాయి. కాబట్టి దీనికి వైకుంఠ ఏకాదశి అన్న పేరు స్థిరపడిందని అర్చకులు తెలిపారు. అసలు ఏకాదశి అంటేనే హిందువులకు పరిమ పవిత్రమైన రోజు అని ఆచార్యులు వివరించారు. కోదండ రామాలయంలో మహిళా భక్తులచే విష్ణు సహస్రనామం నిర్వహించారు. అనంతరం భక్తులకు అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా గమిడి



కారేపల్లి జనవరి 10 ప్రభాతవార్త: సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా గమిడి నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా ముత్యాల సురేష్ లను ఎన్నుకున్నారు. సింగరేణి మండలం మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కారేపల్లి లోని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల నివాసంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, కోశాధికారిగా వాకాటి సురేష్, ఉపాధ్యక్షుడిగా కొలిశెట్టి హుస్సేన్, సహాయ కార్యదర్శిగా ఆవుల సతీష్, ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా పొట్లకాయ వెంకటేశ్వర్లు, పొట్లకాయల రమేష్, సింగంశెట్టి బ్రహ్మం, పోతుల నరసింహారావు, సిద్దంశెట్టి చిన్న నాగయ్య, నూకల నగేష్, కడియాల సుధాకర్, కంచి సాయి లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అడపా పుల్లారావు, తేళ్ల శ్రీనివాసరావు , పగడాల నాగేశ్వరరావు, పొట్లకాయల శ్రీనివాసరావు, ఉంగరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచారాలు సంప్రదాయాలు తెలిపేదే సంక్రాంతి : కరస్పాండెంట్ మల్లె ల



కారేపల్లి జనవరి 10 ప్రభాతవార్త: మన ఆచార సంప్రదాయాలు విద్యార్థులకు అవగాహన కల్పించే క్రమంలో సంక్రాంతి పండగ సంబరాలు పాఠశాలలో నిర్వహించామని బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గ ల బ్రిలియంట్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు .పండగను పురస్కరించుకుని శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రిలియంట్ స్కూల్ లో విద్యార్థులకు డ్యాన్స్ , ఫ్యాన్సీ డ్రెస్, రంగోలి, పోటీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల. నాగేశ్వర రావు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న , మన సంస్కృతి ,సంప్రదాయాలు పరిరక్షించే బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందన్నారు ప్రతి పండుగ ప్రత్యేకతను సంతరించుకుందని మన ప్రకృతి పరిసరాల పరిరక్షణతో పాటు మన ఆరోగ్య జాగ్రత్తలు తెలిపే ఎన్నో అంశాలు ముడిపడి ఉన్నాయన్నారు. ,అన్ని పండుగల కన్నా సంక్రాంతి కి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు., రైతులు పండించిన పంట చేతికి వచ్చే సందర్భం ,సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే సమయం, కావున ఈ పండుగను సమిష్టి కుటుంబాలు అంతా కలిసి మెలిసి ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు, విద్యార్థులు అందరూ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ క్రమశిక్షణ తో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చు, అని ,ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా పాఠశాల లో విద్యను అందించి వారిలో నైపుణ్యాలను మెరుగుపరచి వారిని సమాజానికి అందించే బాధ్యత మా స్కూల్ దే అని అన్నారు , ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం



వైరా, జనవరి10,(ప్రభాతవార్త): వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెంట్యాల భాస్కర్‌రావు అల్లుడు దేవబత్తిని కృష్ణచైతన్య(యుఎస్ఏ) పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, చెరుకూరు శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు, తాటికొండ రాము, ఏదునూతల బుచ్చిరామారావు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం



కారేపల్లి జనవరి 10 ప్రభాతవార్త: సిసింగరేణి మండల పరిధిలో గల మాదారం వెంకటేశ్వర స్వామి కారేపల్లి సంత ఆలయంతోపాటు శివాలయం పలు దేవాలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు భక్తుల రాకతో ఆలయాలు కిటకిటలాడాయి. మాదారం టౌన్షిప్ ఆలయంలో ఆలయ పూజారి సురేష్ శర్మ దర్శనాన్ని వైకుంఠ ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేయగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తన్మయం చెందారు, అనంతరం పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పెండింగ్లో ఉన్న డీఏలను ప్రకటించాలి

బోనకల్,(ప్రభాతవార్త): ఎండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కేజీబివి ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని , రెసిడెన్షియల్ పాఠశాల సమయ సారణిని మార్చాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రశ్నించే గొంతుక ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరొక మారు శాసనమండలికి పంపించాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షుడు సిహెచ్ రంగారావు, కోశాధికారి జల్లా కోటయ్య, సీనియర్ నాయకులు నాగ మహేష్, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, కే సురేష్ వి. రామారావు పి. రాణి, అల్వాల.నాగేందర్ ,ఎన్ వెంకటేశ్వర్లు, యు. గంగాభవాని నరేంద్ర సింహ, హరికృష్ణ పాల్గొన్నారు

## అజ్మీర్ షరీఫ్ దర్గాలో మైనార్టీ నేత షేక్ గౌసుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు

కారేపల్లి జనవరి 10 ప్రభాతవార్త: సింగరేణి మండలానికి చెందిన ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ రాజస్థాన్లోని ప్రసిద్ధ అజ్మీర్ షరీఫ్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అలాగే టీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్గాలో ప్రార్థనలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి పొందినట్లు పేర్కొన్నారు .. టీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలు అమలు చేసిందని, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వం కొనసాగడం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## పింజరమడుగులో చోరీ

కామేపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త): గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి నగదు, బంగారంను అపహరించుకుపోయిన సంఘటన పింజరమడుగులో చోటుచేసుకుంది. ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు గుండ్లపల్లి ఎల్లమ్మ ఇంటిలో దుండగులు ప్రవేశించి బీరువాలో ఉన్న రూ.16వేలు నగదు, రూ.40వేలు విలువ చేసే బంగారపు వస్తువులను అపహరించుకుపోయారు బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దుండగులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయికుమార్ శుక్రవారం తెలిపారు. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం కూడా సందర్శించినట్లు ఆయన తెలిపారు.

# తొలి జెండా కట్టిందికాకర్లపల్లిలోనే -రాజకీయ జన్మనిచ్చింది సత్తుపల్లి ప్రజలే..

## మంత్రి తుమ్మల

సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త

తనకు రాజకీయ బిక్ష పెట్టిన గురువు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు అయితే తనకు రాజకీయ జన్మనిచ్చింది సత్తుపల్లి ప్రజలేనని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో శుక్రవారం సిసి రోడ్ల శంకుస్థాపన పిఎసి ఎస్ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని మంత్రి తుమ్మల ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పై విధంగా అన్నారు తాను 1983లో రాజకీయంగా ప్రవేశం చేసిన తర్వాత తొలిసారిగా కాకర్లపల్లి గ్రామంలోని రాజకీయ జెండా ఎగరవేయడం జరిగిందని ఈ గ్రామంలో ప్రజలు అందరూ పేరుపేరునా నాకు తెలుసునని ఈ గ్రామంలో తాను ప్రజలకు కావలసిన మోలిక సదుపాయాలు చేయడం జరిగిందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా అన్నారు. తాను



పాలేరులో ఉన్న ఖమ్మంలో ఉన్న సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చి మీకు సేవ చేసే భాగ్యం భగవంతుడు కల్పించినందుకు ముందుగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి సూచనలు మేరకు ప్రాధాన్యతనేస్తానని మంత్రి తుమ్మల అన్నారు. ముఖ్యమంత్రులు ఏలిన ఈ నియోజకవర్గంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు తాను పూర్తి చేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిలో తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు ఉమ్మడి జిల్లాలోని రైతన్న లకు సాగునీరు కల్పించాలని ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే కరువు మండలం గా ఉన్న ఎంసూరు మండలాన్ని బేతపల్లి చెరువు నీటి నుంచి ఎన్టీఆర్ కాలవద్వారా ఆ మండలా రైతన్ననికి సాగునీరు అందిస్తున్నామని మంత్రి తుమ్మలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కల్లూరు ఆర్టీవో ఎల్ రాజేంద్ర గౌడ్ సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు . జె వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్ వి ఆర్ ప్రహ్లాద్ ఎం.వి నరసింహారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకయ్య చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు దొడ్డ శ్రీనివాసరావు కమల్ భాష హాజరైన వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## వార్త నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ

పెనుబల్లి, జనవరి 10, ప్రభాతవార్త



వార్త దినపత్రిక నూతన సంవత్సర కేలండర్‌ను సత్తుపల్లి రూరల్ సిఐ ఎంఎల్. ముత్తులింగం శుక్రవారం ఆవిష్కరించారు. వియం. బంజర్‌లోని సిఐ క్యాంప్ కార్యాలయంలో ముత్తు లింగం చేతుల మీదుగా కేలండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలికితేవడంలో పత్రికలు ముందుండాలని, ఆ దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, వార్త పెనుబల్లి రిపోర్టర్ మందడపు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# రూ6 కోట్లు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసిన తుమ్మల

సత్తుపల్లి జనవరి 10 ప్రభాత వార్త

సత్తుపల్లి మండలంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం విస్తృతంగా పర్యటించి రూ 6 కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమక్షంలో శంకుస్థాపనల ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ముందుగా మండలంలో బుగ్గపాడు గ్రామం నుండి ఆసన్నగూడెం రోడ్డు వరకు రూ కోటి 20 లక్షల రూపాయలు అంచనా తో బీటీ రోడ్డుకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేయగా కాకర్లపల్లి గ్రామంలో రూ 3 కోట్ల రూపాయలు విలువైన సీసీ రోడ్డు పనులకు బీటీ రోడ్లకు సొసైటీ నూతన బిల్డింగ్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. కాకర్లపల్లి హరి జనవాడ కాలనీ నుండి జలగం సాగర్ వరకు బిటి రోడ్డు ను కాకరపల్లి గ్రామం నుండి జలగం సాగర్ వరకు 80 లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన ఇదే గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి



సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 200 మెట్రిక్ టన్నుల గోదామును ఆఫీసును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సత్తుపల్లిలోని సాకలి ఐలమ్మ మోడ్రన్ దోబి ఘాట్లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ 34 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మిస్తున్న వ్యవసాయ గోడౌను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందం ల ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. పై గ్రామంలో పర్యటనకు వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అయా గ్రామాల్లోని ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు జేవిఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాదు ఎం వి నరసింహారావు ఏజీఎం సివిల్ రామకృష్ణ డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కాకర్లపల్లిసొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రవికుమార్ పంచాయతీరాజ్ డిఈ వెంకటేశ్వరరావు బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు దొడ్డ శ్రీనివాసరావు కమల్ పాషాకౌన్సిలర్లు దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి అధికారులు అనధికారులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ముక్కోటి పర్వదిన ప్రత్యేక పూజలు



పెనుబల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని హిందూ దేవాలయాలన్నింటిలో శుక్రవారం తెల్లవారుఝామునుండే భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. లంకాసాగర్‌లోని రామాలయంలో ఉత్సవమూర్తులు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు.

## మేనేజర్ ని సన్మానించిన ఐఎన్టీయూసీ నేతలు



సత్తుపల్లి జనవరి 10 ప్రభాత వార్త

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మేనేజర్ గా రాజేశ్వరరావును నియమిస్తూ సింగరేణి సంస్థ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నూతన మేనేజర్ గా రాజేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో జాయిన్ అయినా నూతన మేనేజర్ రాజేశ్వరరావును కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జేవిఆర్ఓసి ఫిట్ సెక్రెటరీ రామారావు ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి నేతలు మేనేజర్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాలతో సత్కరించి ఘనంగాసన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేవిఆర్ఓసి సేఫ్టీ మరియు ప్రొడక్షన్ మీ ఆధ్వర్యంలో ఇంకా పెరగాలని కార్మికుల సంక్షేమం చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర బట్టి విక్రమార్క సీనియర్ నాయకులు చెన్నకేశవరావు బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి కిషన్ రావు మురళి కృష్ణ రఫీ దావోదు కొమరయ్య రాజేందర్ శ్రీకాంత్ మోహిన్ కే శ్రీను సత్యనారాయణ వెంకట్ స్వామి కృష్ణ షరీఫ్ రమేష్ పిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అమ్మా మీ ఋణం ఎలా తీర్చుకోము..



కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలో కీ.శే. మట్టా ఆరోగ్యమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె తనయ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆమె జ్ఞాపకాలు స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆమె సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలు వారు గుర్తు చేసుకున్నారు. అనంతరం కల్లూరు మండల నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, తోట సుబ్బారావు, తండ్రు రాములు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త

పెద్దకోరుకొండి ఎంపియూపిఎస్ పాఠశాలలో శుక్రవారం అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఉత్సాహం రంగ వల్లులు వేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందంగా ఉన్న వాటిని ఎంపిక చేశారు. అనంతరం భోగి మంటలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉల్లాసంగా, సంతోషంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

సత్తుపల్లిజనవరి 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 59 మందికి రూ 59 లక్షల రూపాయల విలువైన కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్నటువంటి వారు ఆడపిల్లల వివాహం చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం చేయూతగా ఒక్కొక్కరికి లక్ష 116 లు చొప్పున ప్రభుత్వం ఆర్థిక కంగా సహాయం అందిస్తుందని ఆమె అన్నారు. పేదల కోసం పనిచేసే ఈ ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి కోరారు. ఈ కార్యక్రమంలోకల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ తాసిల్దార్ యోగేశ్వర రావు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు పింగళి శామ్యూల్ దొడ్డ శ్రీనివాసరావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వర పూ శ్రీనివాస్ జక్కుల ప్రభాకర్ మానుకోట ప్రసాద్ తదితర అధికారులు ఆనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

ముక్కోటి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని వివిద వైష్ణవ, శైవ దేవాలయాలయాలలో ఘనంగా ముక్కోటి పర్వదినోత్సవం వేడుకలు జరిగాయి. దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆయా దేవాలయాలలో భక్తులు విశేష పూజలు చేసారు. తెల్లవారు జాము



నుంచేభక్తులు దేవాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వర స్వామి దేవాలయం, శ్రీభక్తరామ దాసు ధ్యాన



మందిరంలలో భక్తులు పూజలు చేసారు. శ్రీవేంకటేశ్వరస్వామి దేవతా ఉత్సవమూర్తులతో గ్రామంలో ఊరేగింపు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి కాముని శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, ఆయా దేవాలయాల అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, టి.లక్ష్మీనర్సింహశాస్త్రీ, ముడుంబై రామానుజాచార్యులు, శివయ్య, శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రి రమేష్, గ్రామ ప్రముఖులు, భక్తులు



రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, దోసపాటి కల్పన, కనమర్లపూడి రమేష్, మైసా శంకర్, రాయపూడి శ్రీనివాసరావు, రాయపూడి నవీన్, బొడ్డు బొందయ్య, లక్కం ఏడుకొండలు, గెల్లా వెంకటేశ్వరరావు, గెల్లా కృష్ణారావు, గెల్లా రామ్మోహన్‌రావు, గుండా బ్రహ్మం, బోనగిరి రామశేషయ్య, చెరుకు రంగయ్య మైసా జగదీష్, రాజనుత్ర సత్యనారాయణసింగ్, రాజపుత్ర శ్రీనివాససింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ ఎంపికలో అవకతవకలు

*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా కాంగ్రేస్ పార్టీ వారికే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కేటాయించారని, అర్హులైన నిరుపేద లబ్దిదారులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఆచార్లగూడెం గ్రామంకు చెందిన కొందరు నిరుపేద లబ్దిదారులు శుక్రవారం గ్రామం నందు నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ ముందు పురుగుల మందు డబ్బాలతో ఆంధోళన నిర్వహించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ దారికి అడ్డంగా వారు ముళ్ళ కంచెను వేసి తమకు న్యాయం చేయాలని పెద్దఎత్తున నినాధాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఇందుకు సంభందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2007లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆచార్లగూడెం గ్రామం నందు నిరుపేద లబ్దిదారుల కోసం 18 డబుల్



బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించారు. ఈ ఇళ్ళ కేటాయింపు కోసం ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను స్దానిక అధికారులు చేపట్టారు. ఈ ఇళ్ళ కేటాయంపు లబ్దిదారుల జాబితా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జాబితాలో పేర్లు లేని కొంత మంది నిరుపేద లబ్దిదారులు తమకు తీరని అన్యాయం చేసారంటూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ వద్ద ఆంధోళన జరిపారు. ఇందిరమ్మ ఇళ్ళ వద్ద జరుగుతున్న పనులను వారు అడ్డుకున్నారు. గ్రామంలో ఇళ్ల లేని నిరుపేద లబ్దిఆరులు 30మంది వరకు ఉండగా ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రేస్ పార్టీకి చెందిన కొంత మంది అనర్హులకు మాత్రమే ఏకపక్షంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కూటాయించారని వారు ఆంధోళన జరిపారు. తమకు న్యాయం జరగకపోతే పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటామని వారు అధికారులను హెచ్చరించారు. గ్రామం లోని 18 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళకు గాను అర్హులైన నిరుపేదల లబ్దిదారాలను గ్రామసభ ద్వారా లాటరీ పద్దతిలో మాత్రమే ఎంపిక చేయాలని వారు గట్టిగా పట్టుబట్టారు. ఈ విషయం తెలుసుకున్న నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, స్దానిక ఎస్సై పి.సంతోష్ సంఘటనా స్దలంకు చేరుకుని లబ్దిదారులతో చర్చించారు. గ్రామసభ ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేస్తామని హమీూ ఇవ్వడంతో లబ్దిదారులు అంధోళన తాత్కాలికంగా విరమించారు.

## ముగ్గులపోటీలు విజయవంతం..



*కూసుమంచి, జనవరి 10 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముగ్గులపోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలలో మహిళలు మండలవ్యాప్తంగా పలు గ్రామాలనుంచి హాజరై పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలు స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల మైదానంలో నిర్వహించారు. ఈ పోటీలను మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. గెలుపొందిన మహిళలకు పొంగులేటి ప్రసాదరెడ్డి సతీమణి శ్రీలక్ష్మి మహిళలకు పాల్గొన్న ప్రతిఒక్కరికీ బహుమతి అందజేయడంతో పాటు ఏడుమందిరికి ప్రత్యేక బహుమతులు, మొదటి, ద్వితీయ, తృతీయబహుమతులు అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగినులు వ్యవహరించారు. ఈ పోటీలలో మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

ఈ నెల 12వ తేదీన నూతక్కి గంగాధరరావు (ఎన్‌జిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న 25వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్, కంటి సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలను అందించనున్నారని చెప్పారు. ఈ వైద్య శిభిరంలో జీర్ణకోశ వ్యాధి వైద్య నిపుణులు ఎండి డిఎం డాక్టర్ సి,భారవి, చెవి,ముక్కు,గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్, ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు రోగులకు వైద్య సేవలను అందిస్తారని చెప్పారు. రోగులు షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వైద్య శిభిరంకు రావాలన్నారు. బిపి, షుగర్ వ్యాధి రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుంచి ఉదయం 10గంటల వరకు మాత్రమే ఉచిత వైద్య శిభిరం జరుగుతుందని ఆయన చెప్పారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందచేసిన మంత్రి సతీమణి మాధురి



*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

సంక్రాంతి పర్వదినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు మంత్రి పొంగులేటి వ్యక్తిగత సహాయకుడు తుంబూరి దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి నందు ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 500 మంది మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలయిన మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి బహుమతులను అందచేసారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతిని అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, దోసపాటి కల్పన, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, కనమర్లపూడి రమేష్, ఆరెకట్ల గురవయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, కడియాల శ్రీనివాసరావు, యడవల్లి నాగరాజు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, ఎస్‌కే.ఖాజామియా, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కొర్లకుంట నాగేశ్వరరావు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*



రైతాంగ సమస్యలను రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హమీలను తక్షణం అమలు చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ మండల బిజేపి పార్టీ, మండల కిసాన్‌మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకుల బృందం శుక్రవారం తహసీల్దార్ బి.మాణిక్యరావుకు వినతిపత్రం అందచేసారు. కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా రూ.2లక్షలు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని, రైతు భరోసా క్రింద ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింప చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కిసాన్‌మోర్చా కన్వీనర్ కళ్యాణపు నాగేశ్వరరావు, మండల నాయకులు రాపల్లి కొండలు, ఎలిగేటి నర్సింహరావు, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, చందా ప్రవీణ్, గుండెపోగు క్రాంతి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

ఈ నెల 11వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఈ కే.రామారావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులు, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం, ఇతర పనుల చేపట్టనున్నారని చెప్పారు. దీంతోసబ్‌స్టేషన్ పరిధిలో గల నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు,. తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# భూలోక వైకుంఠం

**-ఉత్తర ద్వారం నుంచి భక్తకోటికి దర్శనమిచ్చిన వైకుంఠ రాముడు**

**-ఆధ్యాత్మికతతో పులకరించిన భద్రాద్రి**

**-తరలివచ్చిన ముక్కోటి దేవతలు**

**-కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం**

**-శ్రీరామ జయ రామ జయజయరామ నామజపంతో మారుమ్రోగిన భద్రగిరి**

**-భక్తుల సేవలో తరించిన అధికార యంత్రాంగం**

**-వైకుంఠ రాముడిని దర్శించుకున్న మంత్రి తుమ్మల, ప్రజాప్రతినిధులు**




భద్రాచలం, ప్రభాతవార్త :

బంగారు గరుఢ వాహనంపై శ్రీమన్నారాయణుడు, స్వర్ణగజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్వాహనంపై లక్ష్మణస్వామి వార్లు భక్తుల జయ జయ ధ్వానాలతో మంగళవాయిద్యాలతో శ్రీస్వామి వారి అంతరాలయం నుంచి విహరిస్తూ శుక్రవారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు గత నెల డిశంబర్ 31,2024న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన, అతి ప్రధానమైన శ్రీవైకుంఠ ఏకాదశి పరమపవిత్ర దినం సకల జగత్‌కు సృష్టి స్థితి, లయ, కారుకుడైన శ్రీమన్నారాయణుడికి ప్రతీ ప్రథమైన రోజు, సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన కాలం దేవతులకు బ్రహ్మముహూర్త కాలం అయిన ముక్కోటి దేవతలు తరలివచ్చి తరించే ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. వేకువజామున భద్రాద్రి రాముడు సీతా, లక్ష్మణ సమేతుడై ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. తెల్లవారుజామున 4.30 నిమిషాల నుంచి శ్రీవైకుంఠ ఏకాదశి వైభవం (ప్రవచనం)ను అర్చకస్వాములు నిర్వహిస్తుండగా భక్తులందరూ భక్తి పారవశ్యంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కోసం ఎదురుచూస్తుండగా సరిగ్గా 5 గంటలకు వివిధ మంగళవాయిద్య - ఘంటా - వేద ఘోషా పురస్సరముగా వైకుంఠ ద్వారం తెరుచుకుంది. వైకుంఠ ద్వారం నుంచి భద్రాద్రి రాముడు వైకుంఠ రాముడై భక్తులను ఆశీర్వదించారు. దీంతో భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. ఉదయం 5 గంటల నుంచి 5.11 గంటల వరకు వినతాసుతవాహన కీర్తనతో నాదసర్వము, 5.11 గంటల నుంచి 5.20 గంటల వరకు ఆరాధన, శ్రీరామ షడక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చనను అర్చకస్వాములు వైభవోపేతంగా జరిపారు. అదేవిధంగా 5.20 గంటల నుంచి 5.30 గంటల వరకు చతుర్వేదముల విన్నపములు, 5.30 గంటల నుంచి 5.40 గంటల వరకు ద్వార దర్శన ప్రాశస్త్యము వివరించారు. అనంతరం 5.40 గంటల నుంచి 6 గంటల వరకు గద్యత్రయము విన్నపము, తిరుప్పల్లాండు మంగళాశాసనమ్, 108 వత్తులతో హారుతులు ఇచ్చారు. భక్త రామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. 6 గంటల నుంచి "అదుగో ! కోదండపాణి " కీర్తనతో వైకుంఠ ద్వారము నుంచి శ్రీస్వామి వారి ఉత్థాపన అనంతరం తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందాకమ్మవారు, హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి, గజ వాహనంపై సీతమ్మవారు, గరుఢ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్చారణల మధ్య శోభయమానంగా సాగింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వేదికపై శ్రీస్వామి వారికి జరుగుతున్న పూజా కైంకర్యాలను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్ని ఏర్పాట్లను చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టారులో ఏర్పాట్లును పర్యవేక్షణకు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పర్యవేక్షించారు. వేడుకలలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఉత్తర ద్వారం ఘట్టాన్ని తిలకించారు. అనంతరం భక్తులందరూ ఉత్తర ద్వారం గుండా దేవస్థానంలోని గర్భగుడిలోకి ప్రవేశించి స్వామి వారి దర్శనం చేసుకునేలా ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, రామాలయం కార్యనిర్వహణాధికారి రమాదేవి, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్, భద్రాచలం సీఐ సంజీవరావులు దగ్గరుండి భక్తులకు ఆధ్యాత్మిక చెంతనలో దర్శనం చేసుకొనుటకు అవసరమైన వాతావరణం కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులందరికి లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాలు అందేలా దేవస్థాన అధికారులు పలు కూడళ్ళల్లోని ప్రసాద కౌంటర్‌లను పర్యవేక్షించారు. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం రాపత్తు ఉత్సవం ప్రారంభం అయ్యాయి.

## పోలీసు సేవల ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

**- క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, జనవరి 10 - ప్రభాతవార్త:

పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు మరియు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పోలీస్ అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల ఎస్పీలతో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు. బాధితుల తమ సమస్యలను తెలుపుకునేందుకు,పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు,ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వెరిఫికేషన్,ఈ చలాన్,ఎఫ్ఐఆర్ మరియు ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు ఈ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని,ఈ పోస్టర్లు జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్,డిఎస్పీ కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలియజేసారు. అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోని పోలీసు వారి పనితీరుపై వారి సలహాలు,సూచనలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.



## శ్రీ చైతన్య టెక్నో లో సంక్రాంతి సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 10, ప్రభాత వార్త:

ఖమ్మం మామిళ్లగూడెం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి అందర్నీ ఆకర్షించారు. పిల్లలకు భోగి పళ్ళు పోసి ఉపాధ్యాయులు దీవించారు. అనంతరం వారికి ముగ్గుల పోటీలు నిర్వహించి భోగిమంట వేసి కోలాటాలు ఆడారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డిజిఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ , ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి , పి పి టి కోఆర్డినేటర్ గౌతమి,ప్రైమరీ ఇంచార్జ్ రేణుక, పి పి టి ఇంచార్జ్ గీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## కవిరాజ్ నగర్ నారాయణలో వేడుకగా సంక్రాంతి సంబురాలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 10, ప్రభాత వార్త :



సంక్రాంతి వేడుకలు ఏజీఎం రాంకి ఆధ్వర్యంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు భోగి పల్లు పోసి వారికి దీవెనలందిం చారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు హైలెట్‌గా నిలిచాయి. ఏజీఎం రాంకి మాట్లాడుతూ, పిల్లలు సంప్రదాయాల విలువను అర్థం చేసుకోవడానికి అభినందించడానికి సంక్రాంతి వంటి పండుగలను జరుపుకోవడం మన సంప్రదాయాలను గౌరవించడం ఈ తరం పిల్లలకు చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యం క్రాంతి కుమార్, హై స్కూల్ జోనల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్,చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద లక్ష్మి,కిడ్స్ జోనల్ కో ఆర్డినేటర్ నీలిమ ,ప్రిన్సిపల్ అమల, ఏఓ, వీపీలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సబ్‌ఎడిటర్లు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు అనుభవం కలిగిన సబ్‌ఎడిటర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# .ఆశ్రమ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యపై ఐటిడిఏ పివో ప్రత్యేక దృష్టి

*దమ్మపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త*

: ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడంలో ఐటిడిఏ పివో రాహుల్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఈవిషయమై ఇటీవల కాలంలో భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కంప్యూటర్ ఐసిటిలకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కలిపి ఒక వర్క్ షాపు నిర్వహించారని పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవు దినాలు కావడంతో గిరిజన విద్యార్థులను తీసుకువెళ్ళేందుకు పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులతో కొద్దిసేపు కంప్యూటర్ విద్య గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ అధికారులు గత కొన్ని రోజుల క్రితం తెలిపిన అంశాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రతి గిరిజన విద్యార్థి కంప్యూటర్ విద్య పై ప్రత్యేక ఆశక్తి కనబరిచేలా తరగతులనే ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఆశ్రమ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు.. ఇందుకోసం ఐటిడిఏ



పరిదిలో ప్లెయిన్ ఏరియాలో ఉన్న మొత్తం 46 పాఠశాలల నుండి ఆశ్రమ పాఠశాలల ప్రదానోపాద్యాయులు, కంప్యూటర్ ల్యాబ్ ఇనస్ట్రక్టర్లు 90 మందితో మందితో వర్క్ షాపును ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన విధంగా ప్రతి పాఠశాల నుండి ఐసిటి లను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. వీరి వలన గిరిజన విద్యార్థులకు పూర్తి స్థాయిలో కంప్యూటర్ విద్యను అభ్యసించే విధంగా శిక్షణ అందించడమే అన్నారు. ఇప్పటివరకు కొన్ని గిరిజన పాఠశాలల్లో ఉన్నటువంటి మైండ్‌స్పార్క్ కంప్యూటర్ విద్య వలన విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై అవగాహన కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. నేటి తరం గిరిజన విద్యార్థులకు పూర్తి స్థాయిలో కంప్యూటర్ విద్యను అందించడమే లక్ష్యంగా వినూత్న కార్యక్రమానికి తన మద్దతు తెలిపారు. ఈ క్రమంలోనే మైండ్‌స్పార్క్ ప్రాజెక్టు లీడ్ తారక్ ,అతని బృందం చేత ఐసిటిలకు భాధ్యతలు గురించి తెలిపారు. ఐటిడిఏ ద్వారా అందించే కంప్యూటర్ విద్యకు మైండ్‌స్పార్క్ వారి చేత పూర్తి స్థాయిలో శిక్షణ అందించారు. పాఠశాలలకు వచ్చే తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఐసిటిలపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు సెలవు రోజుల్లో ఇంటి దగ్గర కంప్యూటర్ విద్యను చేసేందుకు వీలుగా తల్లిదండ్రులు ప్రోత్సహించి తమ మొబైల్ ఫోన్లను అందించాలని కోరారు. సెల్‌ఫోన్‌ల వలన మంచి ఫలితాలు ఉంటాయని, అలాగే చెడు ప్రభావాలు కూడా లేక పోలేదని , అందుకే మీ పిల్లలపై శ్రద్ధ కనబరచి తప్పుడు మార్గం వైపు పయనించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ ల్యాబ్ ఐసిటి గంగాధర భావన, ఉపాధ్యాయులు పెంటయ్య, పాపయ్య, శ్యామల, రమేష్, అరుణ,వాణీ,శ్రీదేవి, పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**

**- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి**

**- కాలనీల్లో,ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నా మన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అయన పలు సూచనలు చేశారు.

1. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. 3. జిల్లాలో పోలీసులు చాలా ప్రదేశాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలను ఇన్ స్టాల్ చేశారు.

4. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు,ఇళ్లు,పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ




కెమెరాలు అమర్చుకోవాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం లాంటివి చేయకూడదు. 5. ద్విచక్రవాహనాలు,కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి. రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు. తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. 6. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలి. వీలుంటే టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్లు, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి. వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారనే విషయాన్ని గమనించండి. 7. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. 8. ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. 9. బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. 10. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమేరాలో ఎప్పటికప్పుడు చూసుకుంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమేరాలు అమర్చుకొని దీజులి కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి. 11. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వేలయన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. 12. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో,ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. 13. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. 14. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ ఫోన్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. 15. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది. 16. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

# ఘనంగా ప్యూర్ ఆయుర్వేదిక్ స్టోర్ ప్రారంభం...



*ఇల్లందు, జనవరి 10, ప్రభాత వార్త:*

పట్టణం లోని కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద శుక్రవారం రవి ప్యూర్ ఆయుర్వేదిక్ అండ్ ఆర్గానిక్ స్టోర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, ,లీది క్రౌన్ అంబాసిడర్, స్కిల్స్ కోచ్, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు చెన్న గోపిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐయంసి ఉత్పత్తుల వినియోగం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా బలోపేతం అవవచ్చుని తెలిపారు. మనిషికి ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలంటే ఆయుర్వేద వైద్యమే శ్రేయస్కరమని సూచించారు. ఇంట్లో వాడుతున్న కల్తీ వస్తువులకు బదులు ఆయుర్వేద వస్తువును వినియోగించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, చెన్న గోపి, స్వర్గం కోటేశ్వరరావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐయంసి ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీరంగం జయంత్, అయ్యప్ప, గుర్రం రాజేష్, కల్లేపల్లి రవి, పగడాల చందు,ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీతంపేట లో వైభవంగా ముగ్గుల పోటీలు...

*చింతకాని జనవరి 10 ప్రభాతవార్త..*

.సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని సీతంపేట యు.పి.ఎస్ స్కూల్ లో ఉపాధ్యాయులు సహదేవ్ ఆధ్వర్యములో ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు గణనీయంగా నిర్వహించారు...గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఈ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య స్పాన్సర్ చేశారు. మొదటి బహుమతి బూర స్నేహ వర్షిణి, ద్వితీయ బహుమతి గా ఆవుల భవ్యశ్రీ, తృతీయ బహుమతి శానం సౌజన్య అంతే కాకుండా ఈ ముగ్గుల పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులందరికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు సహదేవ్ సంక్రాంతి ఔన్నత్యాన్ని, సంస్కృతి గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సావిత్రమ్మ ,సైదమ్మ వివో ఏ జక్కుల నాగమణి గ్రామసమఖ్య మహిళలు ఉమ,వెంకమ్మ,గ్రామ మహిళలు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరు వెళ్లే వారికి పోలీసువారి హెచ్చరిక

*ముదిగొండ ప్రభాతవార్త.*

ముదిగొండ: మీరు సంక్రాంతి సెలవులకు ఊరు వెళ్తున్నారా అయితే పోలీస్ వారి సూచనలు కచ్చితంగా పాటించండి. అవి ఏమిటంటే సోషల్ మీడియాలో మీ లొకేషన్ ట్రావెల్స్ ప్లాన్ ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నావ్ అనే మీ అప్డేట్స్ పెట్టకండి. ఇంట్లో సీసీ కెమెరాలు మార్చుకోవడం మంచిదని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు మీ వీధులలో కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి లేదా డైల్ 100 కి సమాచారం అందించాలని ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ. మురళి, ఒక పట్టణంలో తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవులకు తమ సొంత ప్రాంతాలకు బంధువుల ఇళ్లకు, విహారయాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల కాలనీవాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి దొంగతన నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు వెండి ఆభరణాలు డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా తమతో పాటే తీసుకెళ్లాలని, సెలవుల్లో బయటకు వెళ్లేటప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉంటే తాళం సెక్యూరిటీ అవసరం తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక స్టేషన్లో సమాచారం ఇవ్వమని, వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. మీ గ్రామం లేదా వీధుల్లో కానీ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్కు తప్పనిసరిగా సమాచార ఇవ్వాలని, పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712659130 కి ఫోన్ చేసి సమాచారం చెప్పమని అన్నారు. ప్రజలు పోలీసుల సలహాలు సూచనలు పాటించి దొంగతనాల నివారణకు కృషి చేయాలని ముదిగొండ సీఐ ఓ మురళి ప్రజలను కోరారు.

# రైతు సంఘం జాతీయ నేత జగ్జిత్ దాల్లే వాలా డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

బోనకల్. ప్రభాతవార్త,,

రైతు సంఘం జాతీయ నత జగ్జత్ దాల్లే వాలా డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఆయన ప్రాణాలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు దొండపాటి నాగేశ్వరరావు మండల అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మినేని నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంజాబ్ హర్యానా సరిహద్దులోని ఖనేరీలో 44 రోజుల నుంచి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న రైతు సంఘం జాతీయ నేత జగ్జత్ దాల్లే వాలా ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం బోనకల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం నిరసన తెలిపారు. రైతు సంఘం నేత



కిలారు తిరుపతయ్య స్తూపం వద్ద నుంచి గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను తీవ్రంగా నష్టపరిచే నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుందని విమర్శించారు. ఆనాడు జాతీయ రైతు సంఘం నేతల ఆందోళనతో నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించి దొంగచాటుగా ఈ చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రైతు చట్టాలను కాపాడవలసిన పాలకులే విచ్ఛిన్నం చేస్తున్నారని విమర్శించారు. పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. ఒకవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అంటూనే వ్యవసాయ రంగాన్ని నిర్వీర్య చేసేందుకు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. రైతు సమస్యలపై 44 రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జాతీయ రైతు నేత ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. అతని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుడ్దురి ఉమ, పత్తి రాధాకృష్ణ గూడూర వెంకట నరసయ్య, గుడ్దురి నాగేశ్వరరావు, గుగులోతు నరేష్ రైతుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థుల ప్రగతిని నివేదించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను జాగ్రత్తగా గమనించాలని, రానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో వారిని సన్నద్ధం చేయడంలో తల్లిదండ్రులు, లెక్చరర్ల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహభావంగా మెలగాలని, ఏ విషయమైనా తమతో నిర్భయంగా పంచుకునే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. అధ్యాపకులు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చే





విధంగా చేయాలని, తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో, వారి ప్రవర్తన ఏ విధంగా ఉన్నదో తరచుగా కళాశాలకు వచ్చి తెలుసుకోవాలని, ఇంటి వద్ద చక్కగా చదువుకునే పరిస్థితులు కల్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, వారికి తగిన పౌష్టికాహారం అందించడం ద్వారా రక్తహీనతను, ఒత్తిడిని నివారించి వారిని ధైర్యంగా పరీక్షలు ఎదుర్కొనే విధంగా చేయాలని సూచించారు. సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఏ విధమైన సమావేశాలైన కళాశాలలో సంవత్సరంలో రెండుసార్లు అయినా ఏర్పాటు చేయాలని అన్నారు. తమ పిల్లలను మంచిగా చదివే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని, కళాశాలకు మంచి పేరు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు జరిగాయి. సంక్రాంతి సందర్భంగా జరిగిన ఈ పోటీలలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్కేపురం ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు



కామేపల్లి,జనవరి 10 ప్రభాతవార్త:

రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కు ఎయిర్ టైట్ బాక్స్‌లు, మధ్యాహ్న భోజన కార్మికులకు, అంగన్వాడీ టీచర్, హెల్పర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌కు హెచ్ఎం రత్న కిరణ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గులు వేసిన విద్యార్థినీలకు బహుమతులు అందజేశారు. అనంతరం విందు భోజనాలు చేసి సంబురాలు జరుపుకున్నారు. కోలాహలంగా పండుగ వాతావరణంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయురాలు సుశీల తదితరులు పాల్గొన్నారు. కాగా హెచ్ఎం ఎం. రత్నకిరణ్ ప్రత్యేక చొరవ తీసుకుని రంగవల్లుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు, మహిళలకు బహుమతులు ప్రధానం చేయడంతో వారు ఆమెను అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:

పొన్నెకల్ సబ్ స్టేషన్ పరిధిలోని పొన్నెకల్ టౌన్ ఫీడర్, పొన్నెకల్ లిఫ్ట్ ఫీడర్, బండిపాడు ఫీడర్, పుల్లూరు ఫీడర్, విఆర్ బంజర్ ఫీడర్‌కు, పొన్నెకల్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్. శ్రీనివాసులు తెలిపారు. ఉదయం9గంటల నుండి 10:30గంటల వరకు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## పీహెచ్‌సీని సందర్శించిన యూనిసెఫ్ కన్సల్‌టెంట్

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:



జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి. సైదులు, రాష్ట్ర యూనిసెఫ్ కన్సల్‌టెంట్ నర్సింహారావు కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ ఎన్. చందన ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌లో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం గర్భిణీలు, బాలింతల గృహాలను కూడా సందర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. చిన్నారులకు ఇస్తున్న వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సుధారాణి, హెచ్ఈవో ఏ. వెంకటేశ్వర్‌రావు, సూపర్‌వైజర్‌లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టేకులతండా పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:



టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సాహంతో సంబురాలు నిర్వహించారు. విద్యార్థినీలు పాఠశాల ఆవణం మొత్తం రంగురంగుల ముగ్గులతో నింపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వై. రాజేశ్వరి, ఉపాధ్యాయులు మాలోత్ రాజానాయక్, సపవాట్ కిషన్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ షెడ్ లు, నర్సరీలు తనిఖీ చేసిన డిపిఓ..

సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవా ర్త



సత్తుపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి డంపింగ్ షెడ్లను మరియు కృత్రిమ ఎరువులు తయారు చేసే కేంద్రాలు( నర్సరీలు) ను ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి నీ ఆశాలత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో గంగారం, రామ గోవిందపురం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న డంపింగ్ షెడ్లు మరియు కృత్రిమ ఎరువులు తయారు చేసే నర్సరీ



కేంద్రాలను డిపిఓ ఆశాలత పరిశీలించి కిందిస్థాయి సిబ్బందికి సలహాలు సూచనలను ఇచ్చారు. రామ గోవిందపురం లో నూతనంగా రూ 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న గ్రామపంచాయతీ నూతన బిల్డింగును డిపిఓ ఆశాలత పరిశీలించారు. డంపింగ్ షెడ్లు మరియు కృత్రిమ ఎరువుల నర్సరీ కేంద్రాలను పరిశీలించిన డిపిఓ ఆశాలత సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట డిప్యూటీ సీఈవో నాగ పద్మజ ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎం పి ఓ టి కృష్ణ అయ గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరైనవారిలో ఉన్నారు.

## విద్యుదాఘతాతంతో బాలుడికి గాయాలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:



గాలిపటం ఎగురవేస్తూ పక్కనే ఉన్న విద్యుత్ తీగెలకు తగిలి బాలుడికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. హేమచంద్రాపురం గ్రామానికి చెందిన వంశీ అనే బాలుడు గాలిపటం ఎగురవేస్తుండగా విద్యుత్ తీగెలకు తగలడంతో షాక్‌కు గురయ్యాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. చేతులకు, కాళ్లకు, ఛాతి భాగంలో గాయాలయ్యాయి.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. వీరాచారి, జిల్లా గౌరవ అధ్యక్షులు కుందోజు లక్ష్మణాచారి, జిల్లా కోశాధికారి ఎ. అమృతరావు కోరారు. కామేపల్లి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25వ, వార్షికోత్సవంను కొత్తలింగాల లక్ష్మీఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షులు బందెల నాగేశ్వరరావు అధ్యతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వారు పాల్గొని ప్రసంగిస్తూ 429 జీవోను అమలు చేయాలని అన్నారు. నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్న తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆర్ఎంపీలకు ప్రభుత్వం ట్రైనింగ్ ఇప్పించి సర్టిఫికెట్‌లు అందజేయాలని చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం కార్యకలాపాల నివేదికను మండల ప్రధాన కార్యదర్శి లేతాకుల మహాబూబ్‌రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ వార్షికోత్సవ సభలో ఆ సంఘం జిల్లా నాయకులు దారా సుందర్‌రావు, మండల ఉపాధ్యక్షులు డి. రాము, మండల ప్రచార కార్యదర్శి జి. రమేష్, గౌరవ సలహాదారు సిహెచ్ కృష్ణదాస్, సహాయ కార్యదర్శులు బి. బాబురావు, వి. రాధాకృష్ణ, కె. కొండల్, ఉపేందర్, వెంకన్న, శ్రీనివాసరావు, నర్సింహారావు, ఇమామ్, ఆనందరావు, రచ్చ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దుమ్ముగూడెం సబ్‌స్టేషన్‌లోని 33/11కేవీ మరమ్మత్తుల దృష్ట్యా సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా రాపత్తు ఉత్సవాలు ప్రారంభం

**-మొదటిరోజు ఏఎస్పీ కార్యాలయంలో**

**శాస్త్రో క్తంగా రాపత్తు ఉత్సవం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలలో భాగంగా శుక్రవారం శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్స వాలు (రాపత్తు ఉత్స వాలు) అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీస్వామి వారు భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ప్రజల వద్దకు బయలుదేరి వివిధ మండపాల వద్దకు వెళ్ళి ఆశీనులు అయ్యి భక్తుల సేవలను పొందడం ఆనవాయితీ. ఈ తరుణంలో శుక్రవారం మొదటి రోజైన శుక్రవారం శ్రీరామ రక్షా మండపం (ఏఎస్పీ కార్యాలయం)లో రాపత్తు ఉత్స వం వైభవోపేతంగా సాగింది. ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, సీఐ సంజీవరావు,పట్టణ ఎస్సై లు పీ.వీ.ఎన్.రావు, రామకృష్ణ, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, తదితర పోలీసు అధికారులు సాంప్రదాయ దుస్తులు ధరించి చంద్రప్రభ వాహనంపై ఆశీనులు అయిన స్వామి వారిని తమ భుజాలపై మోస్తూ దేవస్థానం నుంచి భక్తుల కోలాటాలు, జయజయ ధ్వానాల నడుమ శ్రీసీతారామలక్ష్మణులను ఏఎస్పీ కార్యాలయం వద్దకు తీసుకుని వచ్చారు. రాపత్తు ఉత్స వాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికి ప్రసాదాన్ని అందజేశారు. కాగా శనివారం హరిదాస మండపం (అంబాసత్రం) నందు జరగనుంది.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**-ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**

భద్రాచలంక్రైం,జనవరి 10, ప్రభాతవార్త :



రోడ్డు భద్రత మాసోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలను వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాలు జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య సూచించారు.

## రివర్ ఫెస్టివల్‌లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాచలం, ప్రభాతవార్త :



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిలో ఏరు (రివర్ ఫెస్టివల్) కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ పాఠశాలల విద్యార్థినిలచే నిర్వహించడం జరిగిందని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి అన్నారు. శుక్రవారం రాత్రి గోదావరి పరిసరాలలో ఏర్పాటుచేసిన సాంస్క ృతిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశానుసారం గోదావరి ఘాట్ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ మరియు గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలు భక్తులు కొనుగోలు చేసుకుని అక్కడ ఏర్పాటు చేసిన సాంస్క ృతి కార్యక్రమాలను తిలకించారు. శుక్రవారం నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలలో ఆశ్రమ బాలికల పాఠశాల భద్రాచలం, ఆశ్రమ బాలికల పాఠశాల రేగుబల్లి, ఆశ్రమ బాలికల పాఠశాల రామచంద్రన్న పేట, కొండలరావు అభినయ నాట్య బృందం, నాట్య కళాకారుని వరలక్ష్మి శిష్య బృందం, విజయలక్ష్మి నాట్య శిశు బృందం, శ్రీ వనం శ్రీముఖి కృష్ణ శబ్దం బాలికలు నటించిన నాట్యాలను చూపరులకు ఎంతో ఆకట్టుకున్నాయని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు కూడా ఈ సాంస్క ృతిక కార్యక్రమాలను భక్తులతో కలిసి తిలకించారని 8వ తారీఖు నుండి ప్రారంభమైన ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్ మూడు రోజులపాటు జరిగాయని, శుక్రవారంతో ముగియనున్నట్లు ఆమె అన్నారు. భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, విజయం ఇంచార్జ్ వీరస్వామి, వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశావర్కర్‌ల ధర్నా**

**-మద్దతు తెలిపిన సిఐటియు భద్రాచలం డివిజన్ కమిటీ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భద్రాచలం నియోజకవర్గం ఆశా వర్కర్లు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడి వారి సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని హామీ తీసుకొని ఎమ్మెల్యే పి ఎకు వినతిపత్రాలను అందించారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాపురం వర్కర్ల తో వెట్టి చాకిరి చేపిస్తున్నారని ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు,రూ.50 లక్షల ఇన్సూరెన్స్ హామీని నేటికి అమలు చేయలేదని, ఈ సంవత్స ర కాలంలో ఆశా వర్కర్లు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అనేకమంది అధికారులను ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి వారి సమస్యలను వెలుగుచ్చారని నేటికీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు తదితర సమస్యల పైన ఖచ్చితమైన నిర్ణయం చేయలేదని వచ్చే ఫిబ్రవరి మాసంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించాలని, ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే కూడా ఒత్తిడి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న కాలంలో ఆశ వర్కర్ల సమస్యపై సిఐటియు ఉద్రుతమైన పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు గడ్డం స్వామి, వై వి రామారావు ఆశ నాయకులు, శిరోమణి, చంద్రకళ, చిన్నక్క, భాగ్య, సుజాత, విజయలక్ష్మి, సుజాత, హైమా, చెల్లెమ్మ, అన్నపూర్ణ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## క్రాంతి విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయంలో భోగి సంక్రాంతి, బొమ్మల కొలువ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ తెలిపారు. విద్యతో పాటు మన తెలుగువారి సంస్క ృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని, ఈ వేడుక నిర్వహించాలని అన్నారు పాఠశాలలో చదివి విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు దేశభక్తి మన సంస్క ృతి పై కనీస పరిజ్ఞానం ఉండేలా ప్రత్యేక కార్యక్రమాలు ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి బొమ్మల కొలువు చేసి విద్యార్థులను అలంకరించి భోగి పళ్ళు పోశారు రంగవల్లు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప , ఇంచార్జ్ సాంబ,లక్ష్మి, అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐటీసీ సారపాక ఐఎన్‌టీయూసీ జెండా ఎగురవేయాలి

**-ఎంపీ బలరాం నాయక్**

సారపాక, ప్రభాతవార్త :

ఈ నెల 31న ఐటిసి సారాపాకలో జరుగు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు గెలుపు సాదించి ఐటీసీ లో ఐఎన్‌టీయూసీ జెండా ఎగురవేయాలని మాజీ కేంద్ర మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐ టి సి గెస్ట్ హౌస్ లో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులతో సమావేశమైన సందర్భంగా యం. పి. బలరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరంగా, నా పరంగా ఐఎన్టీయూసీ కార్మిక సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు సహకారాలు అందిస్తామని, ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల గెలుపుకై నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది గనుక ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలను గెలిపించుకుంటే ప్రభుత్వం చే యాజమాన్యం మీద ఒత్తిడి తెచ్చైనా సరే కార్మికులకు ఆమోద్యయోగమైన వేతనం ఒప్పందం చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అనంతరం ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్షులు గోనె రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, యూనియన్ నాయకులతో పరిశ్రమలో జరగనున్న ఎన్నికల నిర్వహణ గురించి పరిశ్రమలలో ఉన్న పరిస్థితులు గురించి ఎంపీ బలరాంనాయక్‌కు వివరించారు. తదనంతరం మోతిలాలనే కార్మికుడికి ఎంపీ బలరాం నాయక్ సమక్షంలో ఐఎన్టీయూసీలో చేరారు. ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

బూర్గంపహాడ్ జనవరి 10, ప్రభాత వార్త:

మండల పరిధిలోని సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాకేతపురి ఆంజనేయస్వామి సేవా సమితి, సాకేతపురి హనుమార్ చాలీసా భక్త బృందం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా మండల పారాయణం 41 రోజు పూర్తయిన సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 4:30 నుండి స్వామి వారికి అభిషేకము, వస్త్రాలంకరణ, అష్టోత్రము, ఆకుపూజ 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.నవబంర్ 29వ తారీఖున సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రారంభమైన హనుమాన్ చాలీసా మండల పారాయణం కార్యక్రమం ప్రతి రోజు భక్తుల గృహములలో, ఆలయాలలో నిర్వహించి 41 రోజులు పూర్తి చేసుకుని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రకరకాల పూలతో ఎంతో సుందరంగా ఆలయాన్ని భక్తులు అలంకరించారు. స్వామి వారిని ఉత్తర ద్వార ద్వారా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. సాకేతపురి ఆంజనేయస్వామి సేవా సమితి, సాకేతపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు